ఆంధ్ర సచిత్ర వారపత్రిక

| | | రు. | పై. |
|---|---|---|---|
| సంవత్సరం చందా | ... | 13 | 00 |
| అర్ధ సంవత్సరం చందా | ... | 6 | 50 |
| విడి ప్రతి | ... | | 25 |

భారతి (సాహిత్య మానవ్రతి)

| | | | |
|---|---|---|---|
| సంవత్సరం చందా | ... | 12 | 00 |
| అర్ధ సంవత్సరం చందా | ... | 6 | 00 |
| విడి ప్రతి | ... | 1 | 00 |

# ఆంధ్రపత్రిక

Reed. No. M 1118

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం 50 : సంచిక 93

బుధవారం 3-7-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు



Dept. of Information and Public Relations Library

30/488



కవిరాజ్ ఎన్.ఎన్.సేన్ వారి
సిద్ధమకరధ్వజ
శరీరములోని అశక్తతను అణగద్రొక్కి మెదడుకు, అవయవములకు ఉత్తేజాన్ని కలిగించును.
కవిరాజ్ ఎన్.ఎన్.సేన్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
18/1, 19 లోయర్ చిత్పూర్ రోడ్, కలకత్తా-1.


# సమితిసంఘాల్లో చిన్న రాజ్యాలకు ప్రాతినిధ్యం: రష్యా అవరోధం

## చైనాకు సభ్యత్వం లభ్యమైనతర్వాత ఈవిషయం ఆలోచించాలని వాదన

## ఆఫ్రికన్ రాజ్యాలకోర్కెలపట్ల అమెరికా సుముఖత

ఐక్యరాజ్యసమితి, జూలై 2 :

సమితితాలూకు భద్రతామండలిలోగాని, ఆర్థిక సామాజిక సంఘంలోగాని చిన్న రాజ్యాలకు అధిక ప్రాతినిధ్యం కల్పించడాన్నిగూర్చి ప్రతిపాదనలను రష్యా నేడు తిరస్కరించింది. "చైనాకు సమితిలో సభ్యత్వం లభించేవరకు ఇట్టి ఆలోచనలు జరగడానికి వీలులేద"ని రష్యా ఈ సందర్భంలో వాదించింది.

సమితి ప్రణాళికలో మార్పులను గూర్చి ఆలోచించేందుకు నియమింపబడిన ప్రత్యేకసంఘంలో మాట్లాడుతూ మనా ప్రతినిధి శ్రీ అలెక్స్ క్వాట్సన్‌సాకీ రష్యా, అమెరికాలు చిన్న రాజ్యాలకు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. సమితిని స్థాపించి 17 సంవత్సరాలైనా, ఈ 17 సంవత్సరాలలోను సమితి సభ్యత్వం రెట్టింపైనా, సమితి ప్రణాళికను, నిబంధనావళిని సవరించాలంటే, ఈ రెండు రాజ్యాలు అడ్డుపడుతున్నాయని ఆయన విమర్శించారు.

శ్రీ సాకీ విమర్శకు జవాబుగా రష్యా ప్రతినిధి శ్రీ కాన్స్టాంటిన్ ఫెడోసీన్ అదే సంఘంలో ఒక ప్రకటన చేశారు. అందులో ఆయన ఇట్లా అన్నారు : "కమ్యూనిస్టు చైనా పెద్ద రాజ్యం. ఆ రాజ్యం పొక్కులను సమితి గుర్తించేదాకా ఇక్కడ ఎట్టి మార్పులు జరగడానికి వీలు లేదు. ఆ మార్పులకు ఇది మా షరతు. అందువల్ల సమితి వ్యవస్థ, ఆ వ్యవస్థ కార్యకలాపాలు అభివృద్ధి చెందాలని కోరేవా రందరూ ఇందుకోసం ముందు ప్రయత్నించాలి."

అమెరికా ప్రతినిధి శ్రీ ఫ్రాన్సిస్ ప్లింప్టన్ రష్యా ప్రతినిధిలాగా కాక "మేము సమితి ప్రణాళిక మార్పులను అంగీకరిస్తాము. ఆఫ్రికారాజ్యాల కోర్కెలను గూర్చిగట్టిగా ఆలోచిస్తాము" అని ఉద్ఘాటించారు.

ఇప్పుడు భద్రతామండలిలో నేమి, ఆర్థిక సామాజిక సంఘంలోనేమి, ఎక్కువ రాజ్యాలకు ప్రాతినిధ్యం కల్పించాలంటే, సమితి ప్రణాళికను మార్చవలసి ఉంది. ప్రస్తుతం ఉన్న నిర్బంధాల ప్రకారం భద్రతా మండలిలో 11 రాజ్యాలకు, ఆర్థిక, సామాజిక సంఘంలో 18 రాజ్యాలకుమాత్రమే ప్రాతినిధ్యం సాధ్యం.

## మీ దీక్ష మన దేశానికి రక్ష

## రు 225 కోట్లకు కేంద్రంచేబుణ సేకరణ

### తన తరఫునా రాష్ట్రాల తరఫునా ప్రప్రథమంగా జారీ

న్యూఢిల్లీ, జూలై 2 : భారత [illegible] రు 225 కోట్లకు [illegible] తెబుణాలను నిస్సి [illegible]ది. ఇందులో ఆరు [illegible]ల బుణం ఒకటి, [illegible]రాల బుణం [illegible]న్నాయి నగదు, [illegible]ఫిడి ద్వారా యీ బుణాలు సేకరిస్తారు.

ఈ బుణాలు : ఇప్పుడు అమల్లో ఉన్న 4 శాతం 1969 బుణాన్ని, 1969 మే 8 న తిరిగి చెల్లించేవద్దతిలో రు 99.50 వంతున (మాటికీ) యింకోసారు జారీచేస్తారు.

(2) 4½ శాతం 1973 బుణాన్ని 1973 జూలై 22 న తిరిగి చెల్లించే వద్దతిలో పూర్తి విలువ (పార్)కు జారీచేస్తారు.

తన స్వంతాన, రాష్ట్రాలతరఫున కేంద్రం, బుణాలు జారీచేయటం యిదే ప్రథమం.

నేడు సబ్‌స్క్రిప్షన్లతోపాటు యీ రెండు పేర్కొన్న బుణపత్రాలను తీసుకున్నవారు తమ బుణపత్రాలను యీ కొత్త బుణాల్లోకి మార్చుకోవచ్చు.

2½ శాతం 1953-63 హైదరాబాద్ బుణం, 4 శాతం, 1963 రాష్ట్రీ అభివృద్ధి బుణాలు. (హైదరాబాద్, బీహార్, బొంబాయి, మధ్యభారత్, మధ్యప్రదేశ్, మైసూర్, పెప్సూ, తిరువాన్కూర్-కొచ్చిన్, ఉత్తరప్రదేశ్); 4 శాతం 1963 బుణాలు (మద్రాసు, పశ్చిమ బెంగాల్, మైసూర్); 4 శాతం 1953-63 మార్చిడి బుణం.

సబ్‌స్క్రిప్షన్లు 1963 జూలై 22 నుంచి జూలై 27 వరకు స్వీకరించబడతాయి. అయితే రు 225 కోట్లకు సబ్‌స్క్రిప్షన్లు వసూలుకావటంతోనే నోటీసు ఇవ్వకుండా ఇంకా ముందుగాకూడా ఈ జాబితాలు మూసివేయబడవచ్చు. ప్రకటించిన మొత్తానికి 10 కాలంవరకు అదనంగా ఈ సబ్‌స్క్రిప్షన్లను తీసుకోవటానికి ప్రభుత్వానికి ఉంటుంది.

2½ శాతం 1953-63 హైదరాబాదు బుణంతప్ప మిగతా అన్నిబుణాలు పూర్తివిలువకు మార్చిడిచేసుకోటాన్ని స్వీకరించబడతాయి. 2½ శాతం హైదరాబాద్ బుణం, నమోదుచేయబడిన సెక్యూరిటీల విలువలో రు 85.71 (పి. యస్. రు 100)కి రు 85.00 వంతున స్వీకరించబడుతుంది. 2½ శాతం 1953-63 హైదరాబాద్ బుణము, 4 శాతం 1963 హైదరాబాద్ రాష్ట్రాభివృద్ధి బుణము, 4 శాతం 1958 63 మైసూర్ ప్రభుత్వ మార్చిడి బుణము మార్చిడికి సమర్పించినప్పుడు వాటిమీద వడ్డీలను వాటి వాటి రేట్లు చొప్పున 1963 జూలై 21 వరకు చెల్లిస్తారు. మార్చిడికి సమర్పించిన యితర బుణాలమీద వడ్డీ సంవత్సరానికి 4 శాతం చొప్పున 1963 జూలై 14 వరకు చెల్లిస్తారు. 1963 జూలై 15 నుంచి 21 వరకు వడ్డీ కొత్త బుణానికి వర్తించే రేటు ప్రకారంచెల్లిస్తారు. కొత్త బుణాలపై వడ్డీ, 1963 జూలై 22 నుంచి లెక్కకట్టబడుతుంది. 4 శాతం 1969 బుణంమీద వడ్డీ, జూలై 22 నుంచి నవంబర్ 7 వరకు యీ మధ్యకాలానికి 1963 నవంబర్ 8 న చెల్లిస్తారు. అటు తరువాత అర్ధసంవత్సరానికి ఒకసారిచెల్లిస్తారు. 4½ శాతం 1973 బుణంమీద వడ్డీ అర్ధసంవత్సరానికి ఒకసారి. జనవరి 22, జూలై 22 న చెల్లించబడుతుంది. వడ్డీమీద,1961 ఆదాయపుపన్ను చట్టంకింద పన్ను పడుతుంది.

బుడాపెస్ట్, జూలై 1 : సమితి కార్యదర్శి శ్రీ థాంట్ నేడు ఇచ్చటకు వచ్చారు. ఆయన ఇచట రెండురోజులు వుంటారు.




ఆంధ్ర కాంగ్రెసు వ్యవహారాలు:

## జిల్లాఎన్నికోద్యోగులనియామకంపై శ్రీ జాదవ్ మాతో సంప్రతించలేదు

### శ్రీ బ్రహ్మయ్య ప్రకటన: ఇందులో సహాయనిరాకరణం అన్నదే లేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 1 : జిల్లా ఎన్నికోద్యోగుల గూర్చి ప్రదేష్ కాంగ్రెసు కార్యవర్గాన్నిగాని, నన్నుగాని ఎన్నికోద్యోగి శ్రీ జాదవ్ సంప్రతించలేదు. అసలు ఇంతవరకు ఆయన ప్రకటించినదానిని పత్రికల్లో చూడడమే గాని మాకు జాబితా అందనేలేదు. ఆ ఎన్నికోద్యోగులకు మేము గుర్తు వస్తామా లేదా అన్న ప్రశ్న యిప్పుడు ఉత్పన్నంగాదు' అని ప్రదేష్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఇవాళ పత్రికా ప్రతినిధులు కలుసుకొని ఎన్నికోద్యోగి శ్రీ తులసీదాస్ జాదవ్ ప్రకటించిన జిల్లా ఎన్నికోద్యోగుల ప్రకటనపై ఏమి చెపుతారన్న ప్రశ్నకు గాంధీ భవనంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ బ్రహ్మయ్య సంచారం నుంచి జూలై 4 వ తేదీకి రావలసి ఉండెను. కాని వారు ఇవాళే రాజధానికి తిరిగి వచ్చారు. వచ్చాక వారు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభృతులను కలుసుకున్నారు.

జిల్లా ఎన్నికోద్యోగుల జాబితా గూర్చి అడుగగా ప్రదేష్ కాంగ్రెసు ఎన్నికోద్యోగి ఏమి చేసినదీ వివరంగా తమకు తెలియదని, ఈ మధ్యాహ్నం వరకు తమకు వారినుంచి ఏమీ లేఖగాని, ప్రకటనగాని అందలేదని పత్రికలలో చూసినది తప్ప తమకు ఏమీ తెలియదని ప్రదేష్ కాంగ్రెసు అధ్యక్షులు అన్నారు. మరి శ్రీ జాదవ్ నిన్న ప్రదేష్ కాంగ్రెసు కార్యాలయం నుంచి ఆ ప్రకటన చేశారుగదా తమకు ప్రకటన అందలేదా ? అనగా శ్రీ బ్రహ్మయ్య ఇలా అన్నారు :

"జిల్లా ఎన్నికోద్యోగుల నియామకంలో శ్రీజాదవ్ మమ్మల్ని సంప్రతించలేదు. కార్యవర్గం నియమించిన త్రిసభ్య సంఘంలో జిల్లా ఎన్నికోద్యోగుల పేర్ల వ్యవహారం వారి ముందు రాలేదు. మేము ఏకాభిప్రాయము నకు రావడానికి యత్నిస్తున్నాము. ఉండండి, అన్నమాట నిజం. సిద్ధాంతంలోనే ఏకాభిప్రాయం కుదరలేదు. మేము ఏకాభిప్రాయం కుదరలేదు. మేము ఏకాభిప్రాయంతో ఇచ్చినా వప్పుకోవాలనే బాధ్యత తమపై లేదని ఆయన జిల్లాల్లో పర్యటించినప్పుడు, కార్యవర్గం ఎదుటకు వచ్చినప్పుడు, త్రిసభ్య సమావేశానికి మేము పిలిచినప్పుడు కూడా చెప్పారు. అదే మాకు ఆశ్చర్యం కలిగించింది. సంప్రదాయ మేమంటే ఏకాభిప్రాయంతో ఇచ్చినది అంగీకరించాలి. ఒక పేరు చెప్పినదానికి ఆయన అంగీకరించారంటే మూడు పేర్లు గల జాబితాను జిల్లా కార్యవర్గాలు ఇచ్చినపుడు అందులో ఒకరిని ఎన్నుకోవడం సంప్రదాయం, మర్యాద గాని అందులో ఎవరిని వప్పుకోమనడమూ సమంజసంగాదూ? ఏకాభిప్రాయం జాబితా లేనిచోట శ్రీ గోపాల రెడ్డి వంటి వారిని వేసుకోవాలి. మేము అన్నాం. ఆ మూడు పేర్లలో త్రోసివేయడానికి తగిన కారణా లంటేగాని త్రోసివేయరాదు. త్రోసివేస్తామంటే అందుకు తగిన బలమైన కారణాలు చూపించాలి. ఇక బయటివారిని వేసుకోదలుచుకున్నప్పుడుమాత్రం ఆయా ప్రదేష్ కాంగ్రెసు అధికారులకు వ్రాసి వారి ద్వారా పేర్లు తెప్పించుకువేయాలి గాని తమకు తోచినవారిని వేయడం పద్ధతిగాదు. మేము ఏకాభిప్రాయంతో ఇస్తే వప్పుకునేందుకు మీకు ఇబ్బంది ఏమి ? అని అడుగగా మీరు ఇచ్చినా మేము వప్పుకోవాలని లేదు అని ఆయన అన్నారు. త్రిసభ్య సంఘంలో మటుకు మీలో ఉన్న ఐక్యతను నేను భంగం చేయడానికి రాలేదు. మీరు ఏకగ్రీవంగా వ్యవహరిస్తే నా పని సులభం చేసినవా రవుతారన్నారు, తప్ప వప్పుకుంటా ననలేదు. జిల్లా ఎన్నికోద్యోగుల పేర్లు కార్యవర్గం ఎదుట గాని, త్రిసభ్య సంఘం ఎదుట గాని చర్చకు రానేలేదు."

అయితే మరి మీరు అ. భా. కాం. నియమించిన ఎన్నికోద్యోగికి సహకారం చేస్తారా ? లేదా?" అన్న ప్రశ్నకు శ్రీ బ్రహ్మయ్య "సహాయ నిరాకరణం అన్న ప్రశ్న లేనే లేదు. ఆయనకు వప్పగించిన పని సరిగా చేయలేదనే మేము అంటున్నాము" అని చెప్పారు. "వారితో సహకారం చేయదలుచుకుంటే జూలై 12 వ తేదీన ఎన్నికోద్యోగి నియామకానికి సర్వసభ్య సమావేశం ఎందుకు పిలిచారు ?" అన్న ప్రశ్నకు శ్రీ బ్రహ్మయ్య ఇలా అన్నారు :

"వారికి కాగితాలు, పెన్నిళ్లు కావాలంటే ఇవాళ పంపించాం. 12 దాకా ఆయన ఎన్నికోద్యోగిగా ఉంటారు."

"ఆయన ప్రకటించిన జిల్లా ఎన్నికోద్యోగులను మీరు గుర్తిస్తారా ? లేదా" అన్న ప్రశ్నకు శ్రీ బ్రహ్మయ్య బదులుచెబుతూ యిలా అన్నారు : "ఆ ప్రశ్న ఇప్పుడు ఉత్పన్నంగాదు. క్రొత్త ఎన్నికోద్యోగి వచ్చేవరకు ఆ పేర్లు అలాగే ఉంటాయి. తరువాత క్రొత్త ఆయన నిబంధనలను అనుసరించి ఏమిచేస్తాడో ఆయన ఇష్టం."

"ఏకాభిప్రాయం సాధించడానికి మీరు చేసిన యత్నాలు విఫల మయ్యాయని ఎన్నికోద్యోగికి వ్రాశారా ?" అన్న ప్రశ్నకు శ్రీ బ్రహ్మయ్య ఇలా అన్నారు.

"మేము వ్రాయలేదు. వ్యవస్థ సంబంధమయిన తీర్మానం సవరిస్తే జిల్లా ఎన్నికోద్యోగుల విషయంలో సర్దుబాటు సాధ్యమవుతుందని శ్రీ పీడతల రంగారెడ్డి అన్నారు. రెండవ సంఘంలో శ్రీ తిరుమల రావుగారి స్థానే వచ్చిన శ్రీ పెమ్మరాజు వెంకటావుగారు "తీర్మానానికి ఏమి వున్నది ! ఒక వాక్యం అటూ ఇటూ సర్దుబాటు చేసుకోవచ్చు. జిల్లా ఎన్నికోద్యోగుల సంగతే సర్దుబాటు చేసుకోవాల్సి ఉన్నది" అన్నారు.

## బుణాలపై వడ్డీ తగ్గింపు

న్యూఢిల్లీ, జూలై 2 : భారత దేశానికి తాను ఇచ్చిన 3 కోట్ల పౌనుల బుణంమీద మొదటి 7 సంవత్సరాలలోను వడ్డీలేకుండా మాఫీ చేయడానికి బ్రిటన్ నిర్ణయించుకున్నదని, ఈ నెల చివరివారంలో జరుగనున్న బుణదాతల సమావేశంలో ఈ విషయాన్ని గూర్చి బ్రిటన్ ప్రకటన చేయగలదని రూఢిగా తెలియవస్తున్నది.

ఈ 3 కోట్ల పౌనుల అప్పును భారత దేశం 25 సంవత్సరాలమీద తీర్చవలసి ఉంది. అందువల్ల బ్రిటన్ ఈ ప్రకటన చేస్తే ఈ అప్పుమీద వడ్డీ సగటున 3.2 శాతంగా తీర్చబడుతుంది.

బ్రిటన్ ఈ పని చేస్తుందని, ఇట్లా అప్పు ఇస్తుందని తెలిపి, భారతప్రభుత్వం బ్రిటనులో యంత్రాల కొనుగోలుకు ఆర్డర్లు మొదలైనవి ఇవ్వడానికి ఆదేశాలు పంపించింది. ఈ బుణంలో 1 కోటి 80 లక్షల పౌనులు యంత్రాలు, విడిసామానులు కొనుగోలు కోసం వినియోగింపబడుతుంది.

తక్కిన మొత్తాన్ని కొన్ని ప్రత్యేకమైన ప్రాజెక్టులకోసము, బ్రిటన్ నుంచి దిగుమతులు అవసరమయ్యే భారతీయ సంస్థలకు సహాయం చెయ్యడం కోసమూ వినియోగిస్తారు.

పదేళ్ల క్రితం జరిగిన యుద్ధసమయంలో వున్న కుమారి "లైస్-పస్" డాల్ స్టీఫెన్ వార్డ్‌పై వచ్చిన కేసులో సాక్ష్యమిస్తున్నది. జూన్ 28 న కోర్టులో సాక్ష్యమిస్తూ లార్డ్ విలియం ఆస్టర్‌తో తనకు సంబంధం వున్నట్లు తెలిపింది. వార్డ్‌పై పోలీసులు ఎనిమిది అరోపణలు చేసివున్నారు. —యూ. పి. ఐ.)

చైనా ప్రమాదం :

## బ్రిటన్ అమెరికాల గుర్తింపు: ఢిల్లీహర్షం

### ఆయుధ సహాయంపై కెనెడీ మాక్మిలన్ సమష్టి ప్రకటనపై న్యూఢిల్లీ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూలై 1: భారత్‌కు ఆయుధ సహాయాన్ని కొనసాగించటానికి అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ, బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ చేసుకున్న నిర్ణయాన్ని భారతప్రభుత్వం హర్షిస్తున్నది.

లండన్‌నుంచి వెలువడిన కెనెడీ మాక్మిలన్ సమష్టి ప్రకటనపై భారతీయ అధికారులు నిమగ్నమైనట్లున్నదీ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు వెల్లడిచేశారు. భారత్‌కు దీర్ఘకాలం చైనా ప్రమాదం ఉంటుందనే విషయాన్ని అమెరికా, బ్రిటన్ ప్రభుత్వాలు గుర్తించినందుకు ఈ ప్రమాదాన్ని సలువరించటానికి మనం చేస్తున్న రక్షణక్రమానికి సహాయం చేసే ఉద్దేశాన్ని వెలిబుచ్చినందుకు మేము హర్షిస్తున్నాం. అని వారన్నారు.

సమష్టి ప్రకటన పాఠం నేటిమధ్యాహ్నం విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖకు అందింది. ప్రధాని, ఈ మంత్రిత్వశాఖకు సంబంధించిన ఉన్నత కార్యదర్శులు ఢిల్లీలో లేనందున వారు వచ్చిన తర్వాత ఈ ప్రకటనపై వారి అభిప్రాయాలు వెల్లడి కావలసియున్నది.

దీర్ఘకాలం ఆయుధ సహాయాన్ని విస్తరించటానికి అమెరికా చేసుకున్న నిర్ణయాన్ని క్రిందటినెల 25 వ తేదీన అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రెయిత్ భారత ప్రభుత్వానికి తెలియజేశారు. అదేరోజున శ్రీ గాల్‌బ్రెయిత్ అమెరికా ప్రభుత్వం వేటిని సరఫరా చేయాలనుకుంటున్నదో తెలియజేస్తూ చిన్న ప్రకటన చేశారు. అయితే ఈ ప్రకటన చాలా చిన్నది కావటంవల్ల దీనియొక్క పూర్తిఅర్థమేమిటో తెలియరావటంలేదు. మామూలుగా అయితే ఇందులో సంబంధంకల అన్ని పక్షాలవారు అంగీకరించిన ప్రచార పద్ధతిని అనుసరించి ఉన్నట్లయితే భారత ప్రభుత్వం అమెరికా ప్రభుత్వ నిర్ణయానికి ఇంతకన్నా ఎక్కువ ప్రచారంచేసి వు డేది.

సమిష్టి ప్రకటన ఈ సమయంలో వెలువడటంతో ఆయుధసహాయం విషయమై రష్యా భారతప్రభుత్వాన్ని అప్రోచించటానికి పాశ్చాత్యులనిర్ణయానికి సంబంధం ఉన్నదని అనుకోవటానికి అస్కారమిస్తున్నది. నిజానికి భారత్‌కు ఎంతమేరకు ఆయుధసహాయ మిచ్చేదీ కొంతకాలంక్రితమే అమెరికాప్రభుత్వం నిర్ణయించుకున్నది. భూతలింగం నాయకుడుగా కలకత్తాప్రతినిధివర్గం రచించిన వివరాలు శ్రీ టి. టి. కృష్ణమాచారి అమెరికాను బర్యటించి వస్తుండు భాయవరచటం జరిగింది. అయితే అధికారప్రకటనమాత్రం వెలువడలేదు. రష్యా భారత్‌ను అప్రోచించటంతో అమెరికా తొందరగా ఈ ప్రకటనవేసి వుండవచ్చును.

ఇందులోని కొత్త విషయమే మిటంటే శ్రీ కెనెడీ బ్రిటిష్ ప్రధానినికూడా తమతో కలువుకునివచ్చారు. ఆయుధసహాయంలో అధిక భాగం అమెరికానుండి మాత్రమే లభించినప్పటికీ భారత్ కు ఆయుధ సహాయం చేయటం వల్ల యావత్తు కామన్వెల్తుకు ఆసక్తిఉన్నదనే అభిప్రాయాన్ని ఈ ప్రకటన నిలబెట్టింది.

భారత్‌కు యిచ్చే ఆయుధ సహాయంలో ఖచ్చితంగా ఏమేమి ఉంటాయో తెల్పబడలేదు. క్లుప్తమేసీ ఈ సరఫరాల విషయమై ప్రకటనలు వెలువడలేదు. శ్రీ గాల్‌బ్రెయిత్ తమ ప్రకటనలో ఇతర వస్తువులతోపాటు భారతవైమానిక దళానికి రాడారు సమాచారం సౌకర్యాలు పెంపొందించటానికి తక్షణ చర్యలు తీసుకోవటం జరుగుతుందని వెల్లడిచేశారు. భారత విమాన రవాణా శక్తికి పొయువడటం కొనసాగిస్తామని సరిహద్దు రోడ్ల అభివృద్ధికి అటువంటి శిక్షణ యిస్తి చటానికి అధికంగా సాయపడతామని వారు తెల్పారు. భారత సేనతాలకు పర్వతప్రాంత దళాలకు: భారతసేన, ఐ. ఏ. ఎఫ్. కు సంబంధించిన ఇతర అవసరాలకు అదనపు సహాయం అందించే విషయం చర్చింపబడుతున్నదని వారు తెల్పారు.

కమ్యూనిస్టు చైనా తిరిగి దాడిచేసే ప్రమాదాన్ని నిలువరించటానికి భారత రక్షణ రంగాన్ని పటిష్ఠం చేయటానికి మరింత అయుధ సహాయాన్నియిచ్చి భారత్‌కు సాయపడదలచినట్టు సమిష్టి ప్రకటనలో చేసిన ప్రస్తావన ముఖ్యమైనదే.


మరక పడకూడదు...చెడగొట్టకూడదు!

తెలుపుండే నగరెలను ఏ కర్ర సామాను మీదనూ వేయకుండుట, లేదా ఏ శృంగారముగ మన్న బల్లమీదనైనా నొక్కి ఆర్చకుండుట ఆవశ్యకమైన మర్యాద. ఏష్ట్రపె దగ్గిరుంచుకోండి, మీరు బల్లమీద కాలిన తొట్టునుగాని లేక చలవరాతి పీటమీద మట్టిరంగు మరక గాని కలిగించకుండా వుండగలరు.

ధూమపానమునకు, బహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి

పనామా



ఇవి చివరి డమ్ము వరకూ మంచివి

ప్రత్యేక సంప్రదాయ కర్తలు : గోల్డ్ ఫ్లేకు కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి-56.

భారతదేశమందు బిడ్డి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GE 610 TEL Greens Adv.



ENGINEERING
DEGREES & DIPLOMAS

ఈ క్రింది కోర్సులలో విద్య నేర్చుకొనుటకు దరఖాస్తులు కొరబడుచున్నవి.

1. A.M.I.E. (India) EXAMINATION COURSE సివిల్, మెకానికల్ మరియు ఎలక్ట్రికల్ ఇంజనీరింగు. ఈ పరీక్ష బి.ఇ. డిగ్రీకి సమానము. ఈ కోర్సులో ప్రవేశమునకు కనీస అర్హత 10 వ స్టాండర్డు/ఎస్.ఎస్.ఎల్.సి. చదివి వుండవలెను. బి. ఎస్‌సి.లకు సంవత్సరపు కోర్సు గలదు.

(a) AUTOMOBILE ENGINEERING DIPLOMA COURSE A.M.I.M.I. (London)
(b) OVERSEER AND DRAFTSMAN COURSE (ANDHRA GOVERNMENT TECH. EXAMINATION)

పై రెండు కోర్సులకు ప్రవేశమునకై కనీస అర్హతలు 10 వ స్టాండర్డు/ఎస్.ఎస్.ఎల్.సి. (కొద్ది మార్కులవలన మాత్రమే పాసు కానివారుకూడా దరఖాస్తు చేయవచ్చును). ఉద్యోగములకు పూచీ కలదు.

ప్రాస్పెక్టస్,దరఖాస్తు ఫారమునకు ప్రిన్సిపాల్, ANDHRA INSTITUTE OF TECHNOLOGY, Himayatnagar,(next to PostOffice) HYDERABAD—29. వారికి రు. 1/- ఎం.ఒ. ద్వారా పంపి, పొందవచ్చును. (ఎం. ఓ. కూపనులో మీపేరు, అడ్రసు పెద్ద అక్షరములతో, విడివిడిగా వ్రాయండి.)

సి. జి. లింగమాధవ రావు,
బి. ఎస్‌సి., బి. ఇ., ఎం. ఎం. ఎ. ఇ (ఇండియా), ప్రిన్సిపాల్.

తరగతులు 15—7—63 నుండి ప్రారంభమగును.

## బసురేట్లు హెచ్చించి నందుకు సత్యాగ్రహం

హైదరాబాద్, జులై 1: బస్సురేట్లు హెచ్చింపును వ్యతిరేకించడానికి కనీసము నగరములో సత్యాగ్రహము జరపాలని హిందూ మజ్దూర్‌సభ ఉపాధ్యక్షుడు శ్రీ మహదేవ సింగ్ నేడు సూచించారు.

రోడ్డు రవాణాసంస్థ ప్రయాణ ఛార్జీలను మైలుకు 5 నుండి 6 నయాపైసలకు, కనీస ఛార్జీని 6 నయాపైసలనుండి 10 నయాపైసలకు హెచ్చించదలచారు.


## * వర్గ ప్రకటనలు *

### ఏజెంట్లు కావలెను

మారిసస్ వారికి రు. 20 కమీషనుమీద ఆర్డర్లు తీసికొనివారగల ఏజెంట్లు & అమ్మకపు దారులు కావలెను. పెట్టుబడిలేదు. బాధ్యతలేదు. ఉచిత క్యాటలాగుకు వ్రాయండి: MORISON WATCH Co., 232. Dr. Dadabhai Naoroji Rd,, Fort, Bombay-1

### ఏజెంట్లు కావలెను

ప్రఖ్యాతిచెందిన భవాని పట్టు, పత్తి దుప్పట్లు, బెడ్‌షీట్లకు అనుభవంగల కమిషన్ ఏజంట్లు కావలెను. వివరాలకు: G. K. S. Handloom Textiles, Bhavani P. O. (via) Erode.

### కావలెను

షిం. ఎస్. ఎన్. సి. మల్టిపర్పస్ స్కూల్, జగన్నాయక్‌పూర్, కాకినాడ.

ఒకటక తెలుగు-కం-హిందీ పండిట్ కావలెను. అర్హతలతోదరఖాస్తు చేయుచు, ఒకకాపీడిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కాకినాడవారికి పంపండి.

హెడ్‌మాస్టర్ & కరస్పాండెంటు.

### కావలెను

నెలకు 125 రూ॥ నుండి 220 రూ॥ జీతము గల టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, సిగ్నలర్లుగను, అసిస్టెంటు స్టేషనుమాస్టర్లుగను, PUC S. S. L. C; H. S, C; andMatric Pass or fail (boys & girls) శిక్షణ పొందుటకు కావలెను. 50 N.P., M.O, పంపిన ప్రాస్పెక్టస్‌పంపబడును. Principal.

B. T. & T. T. College, 6/17, Line, Brodipet, Guntur-2.

### భారత ప్రభుత్వము

#### ఆహార వ్యవసాయమంత్రిత్వ శాఖ

హెడ్‌మెకానిక్ ఉద్యోగానికి అర్హతగల అభ్యర్థుల వద్దనుండి రీజనల్ డైరెక్టర్ (ఫుడ్), దక్షిణ ప్రాంతము, 123, మౌంట్‌రోడ్, మద్రాసు-6 వారిచే 10-7-63 తేదివరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతం రు.175-6-205-7-240-ఇబి-8-280 మరియు ప్రభుత్వ రేట్లలోని మామూలు అలవెన్సులు. కావలసిన అర్హతలు: (1) మెట్రిక్యులేషను లేక దానికి సమాన అర్హతగల సామాన్య విద్యార్హత. ఎల్. ఎం. ఇ. డిప్లొమా గలవారికి ప్రాధాన్యత. (2) సైలోస్, బిల్డింగ్‌నిర్మాణపు, కుటుంబయంత్రాలు, పవర్ జనరేటర్లలో 10 సం॥ల ప్రత్యక్షానుభవము. కోరదగినది: డీసీల్ ఇంజన్‌లో అనుభవము.

వయస్సు: 35 సం॥ల లోపుగనుండవలెను. ప్రభుత్వ ఉద్యోగులు తమ శాఖాధికార్ల ద్వారా దరఖాస్తుచేయవలెను. మద్రాసువద్ద ఇంటర్వ్యూకై అభ్యర్థులు తమ స్వంతఖర్చుల మీద హాజరుకావలెను.

DA-XIX(156)/63

### కలెక్టర్ ఆఫ్ కస్టమ్స్ ఆఫీసు

మైసూర్ బ్యాంక్ బిల్డింగ్స్, మద్రాసు-1.

ప్రివెంటివ్ ఆఫీసర్ (గ్రేడ్ II ఉద్యోగము కొఱకు అర్హతగల షెడ్యూల్డు తెగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతము: రు. 150-5-160-8-240-ఇబి-8-280-10-300 మరియు మామూలు అలవెన్సులు. ఉద్యోగము ప్రస్తుతము తాత్కాలికము, కాని పొడిగింపబడవచ్చును. కలెక్టర్ ఆఫ్ కస్టమ్స్ హౌస్, మద్రాసు, వారి పాలన క్రింద గల విశాఖపట్టణం కస్టమ్ హౌస్ లేక యే యితర కస్టమ్ హౌస్‌ల కైనను అభ్యర్థి బదిలీ చేయబడవచ్చును. షెడ్యూల్డు తెగల జాతికి చెందని యితర అభ్యర్థుల వద్ద నుండి వచ్చు దరఖాస్తులు నిరాకరించబడును. పదరు దరఖాస్తులకు యెట్టి ఉత్తర ప్రత్యుత్తరములుగాని లేక జవాబులు గాని పంపబడవు.

విద్యార్హతలు: ఇంటర్మీడియెట్/సీనియర్/కేంబ్రిడ్జి/హైయ్యర్ సెకండరీ లేక సమాన అర్హత పరీక్ష అయి ఉండవలెను. వయస్సు: తేది 1-1-63 నాటికి 19 సం॥లు పూర్తియై వుంటూ, 28 సం॥లు మించకుండాను వుండవలెను. ఎత్తు: 5'-4" వుండవలెను. ఛాతీ కొంత పూర్తిగ విస్తరించినవో 33". కనీస విస్తరింపు 2".

ఇంగ్లీషు, తెలుగుయందు వ్రాత పరీక్షయందు యోగ్యత జరుగును. ఇంటర్వ్యూ తేదీ తరువాతనే వారిచే, తర్వాత నిర్ణయించబడును. వారికి కూడ ఇరవయిలు లోపైన ప్రమాణపు అలవెన్సులు ఒక ప్రమాణమునకు యివ్వబడును. పూర్తి వివరములతో గూడిన దరఖాస్తులను అసిస్టెంట్ కస్టమ్స్, ఎస్టాబ్లిష్‌మెంట్, కస్టమ్స్ హౌస్, మద్రాసు, వారికి 15-7-63 తేదీలోగా అందునట్లు పంపవలెను.

DA-XVIII (88)/63

### ప్రకటన

కృష్ణాజిల్లా, గుడివాడ పట్టణములోని శ్రీ దేవరకొండ నాగన్నగారి బ్రాహ్మణ అన్నదాన సత్రం ట్రస్టీపదవికి ఖాళీ ఏర్పడినది. ఈ పదవికి గుడివాడ వాస్తవ్యులైన బ్రాహ్మణులు మాత్రం అర్హులు. దరఖాస్తు వంపువారు తమ పేరు, ఇంటి పేరు, కులము, వృత్తి, వయస్సు, నెలసరి ఆదాయము, వారికి గల స్థిరాస్తి వివరములు, సదరాస్తి ప్రస్తుతపు కిమ్మతు నహా వివరములతో శ్రీ గుడివాడ సబ్ కోర్టువారికి ది 30-7-63 తేదీనగాని అంతకు లోపుగాని చేరునట్లుగా తమ దరఖాస్తులను పంపుకోవలెను.

గమనిక: ది 27-6-63 తేదీగల ప్రకటనలో దరఖాస్తులు తేదీ పొరపాటున 30-6-63 గా ప్రకటించబడినది.

గురజాడ నరసింహారావు,
Interrim Trustee
Sri Devarakonda Naganna Choultry, Gudivada.

### మైకాగనుల కార్మిక సంక్షేమ నిధి

(ఆంధ్రప్రదేశ్) నెల్లూరు

నలుగురుఅసిస్టెంటుసర్జనులు గ్రేడ్-I కావలెను. ముఖ్య అర్హతలు: ఎం. బి. బి.ఎస్., డి.ఎం. & ఎస్., ఎల్.ఎం.పి. స్త్రీలు కూడా అర్హులు. ఎం.బి.బి.ఎస్.అభ్యర్థికి జీతం స్కేలు రు. 325-25-500-30-590 ఇబి-30-800 మరియు వాన్‌ప్రాక్టీసింగ్ అలవెన్సుక్రింద 25% జీతమున్ను (రు.150 లకు తక్కువకాకుండా, రు. 400 మించకుండా ఇవ్వబడును) ఈ ఉద్యోగములు గజెటెడ్ II తరగతికి చెందినవి. ఈ ఉద్యోగములు యూనియన్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్‌వారి ఆమోదమునకు లోబడియుండును. డి.ఎం.&ఎస్., ఎల్.ఎం.పి. అర్హతలుగల అభ్యర్థులకు రు. 150-25/2-400 (మార్పుచెందవచ్చును. ఉత్తర్వులు రాగానే వర్తింపచేయబడును) కేంద్రప్రభుత్వ రూల్సుప్రకారము 30-6-59 తేదికి ముందున్నట్లున్నూ అటుపైన అప్పటికప్పుడు మార్పుచెందే నిబంధన ప్రకారము డి. ఏ. యున్ను, మరియు నాన్‌ప్రాక్టీసింగ్ అలవెన్స్ క్రింద రు. 50/- లున్ను యివ్వబడును. డి.ఎం. & ఎస్. మరియు ఎల్.ఎం.పి. అభ్యర్థుల ఉద్యోగములు యూనియన్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ అభ్యర్థులు ఉద్యోగములో చేరేవరకు తాత్కాలికములు.

సామాన్య అర్హతలు: ఒక భార్య కంటె యెక్కువమంది బ్రతికి యున్న భార్యలుగల పురుషుడున్ను, భార్యకలిగియున్న పురుషుని వివాహమాడిన స్త్రీయున్ను యీ ఉద్యోగములకు అర్హులుకారు. వయస్సు: ఉద్యోగములో చేరేవాటికి 45 యేండ్లకు మించియుండరాదు. అధికఅర్హతలుగల అభ్యర్థులు లభించినయెడల వయోపరిమితి కొంత సడిలింపబడును. ప్రత్యేక అర్హతలుగల అభ్యర్థులకు హెచ్చుజీతము స్కేలులో ఉద్యోగము ప్రారంభింపబడవచ్చును. ప్రస్తుతం ఉద్యోగములో ఉన్న అభ్యర్థులు తమ అధికార్లద్వారా దరఖాస్తులు పంపుకొనవలెను. దరఖాస్తులు సాదా కాగితముపైన వ్రాస్తూ, ఈ క్రింది వివరములతో పంపవలెను:

1. అభ్యర్థి పేరు (పెద్దఅక్షరములతో)
2. తండ్రి పేరు
3. పుట్టిన తేదీ
4. పురుషుడు/స్త్రీ
5. అభ్యర్థి షెడ్యూల్డు కులము/షెడ్యూల్డు తెగలకు చెందినయెడల అరదు చెందిన కులము/తెగ
6. నికరమైన నివాస అడ్రసు
7. ప్రస్తుత అడ్రసు
8. విద్యార్హతలు
9. వృత్తి/సాంకేతిక అర్హతలు
10. ప్రస్తుతం ఉద్యోగియా/అయినచో యెచ్చట
11. ఉద్యోగియైనయెడల, దరఖాస్తు నరియైన అధికార్లద్వారా పంపబడినదా?
12. నిరుద్యోగియైన లోగడఅనుభవము
13. అభ్యర్థి/అభ్యర్థిని తన లోగడఉద్యోగమును వదులుకొనవలసివచ్చిన కారణములు
14. అభ్యర్థి/అభ్యర్థిని తనలోగడ ఉద్యోగము/లలో సాధించిన జీతము వగైరాలు
15. నిర్ణయించిన అర్హతలరంపె పొందియున్న యితర ప్రత్యేకార్హతలేవైన ఉన్నయెడల తెలుపవలెను మరియు యిరా యిందుకు సంబంధించిన వివరములు
16. ఉత్తరములు పంపవలసిన అడ్రసు

దరఖాస్తులు రిజిస్టర్డు పోస్టులో తిరుగు రసీదుతో పంపవలెను. ఇందుకై 9"×4" కవరు ఉపయోగించి, అందున్న "ఎ ప్రమోషన్ అప్లికేషన్ ఫర్ ఉద్యోగము" అని వ్రాసి, ఫోర్మెన్ మైకాఫైన్సు లేబర్ వెల్ఫేర్ ఫండ్ (ఆంధ్రప్రదేశ్), నెల్లూరు, వారికి 15-7-1963 లేపికి చేరునట్లు పంపవలెను. కలవారిచేతిమీద అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో ఇంటర్వ్యూకు హాజరుకావలెను.

DA-VI(22)/63


# క్రీడారంగం

## వింబుల్డన్ టెన్నిస్:

# రాయ్ ఎమర్సన్ పరాజయం

## 'గ్రాండ్‌స్లామ్' సాధించాలనుకున్న ఆస్ట్రేలియన్ 'ఆశలకు' అంతరాయం

లండన్, జూలై 2: ప్రపంచ అగ్రేసర అమెచూర్ టెన్నిస్ ఆటగాడు రాయ్ ఎమర్సన్, (ఆస్ట్రేలియా) పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్‌లో, అనామకుడైన ఒక పశ్చిమజర్మనీ ఆటగానిచే రాత్రి యిక్కడ ఓడింప బడ్డప్పుడు యీ పోటీ ఏర్పాటైన వింబుల్డన్ మొదటికోర్సు, యింటికప్పు ఎగిరిపోయేటంత బ్రహ్మాండమైన హర్షధ్వానాలతో మారుమ్రోగి పోయింది.

టెన్నిస్ ఆటలో గణనీయమైన స్థానంలో లేని యీ 24 ఏళ్ల కొలోన్ విశ్వవిద్యాలయ విద్యార్థి విల్ హెల్మ్ బెంగెర్ట్ 8-6, 3-6, 6-3, 4-6, 6-3 గేములతో ఎమర్సన్‌ను ఓడించి, యీ సంవత్సరం నాలుగు ప్రపంచ బిరుదులు పొందిచటం ద్వారా "గ్రాండ్ శ్లామ్" సాధించాలనుకున్న ఆయన ఆశలను వమ్ముచేశారు.

ఈ పోటీలో వెగ్గెనందుకు ఎమర్సన్ అభినందనలను స్వీకరించటానికి బంగెర్ట్ తన రాకెట్‌ను ఎగురవేసుకుంటూ నెట్ వద్దకు పరుగుతీసినప్పుడు కిటకిటలాడుతున్న కోర్టులోని ప్రేక్షకులు యావన్మందీ హర్షధ్వానాలు చేశారు.

బుధవారంనాడు జరుగనున్న సెమీఫైనల్సులో బంగెర్ట్, నాల్గవస్థానంలో ఉన్న అమెరికా ఆటగాడు 'చక్' మెక్‌కిన్లీని కలుసుకుంటారు.

ఇంకో పోటీలో నంతానా, మరో పశ్చిమ జర్మనీదేశీయుడైన క్రిస్టియన్ కుంకేను 6-3, 6-4, 6-4 గేములతో ఓడించారు.

మరో పోటీలో యింతవరకు ఆజేయులుగా నిలిచిన ఆస్ట్రేలియన్ ఆటగాడు ఫ్రాటేలీ, 9-7, 7-5, 6-4 గేములతో ఫ్రాంక్ ఫ్రాయిడ్ (అమెరికా)ను ఓడించారు.

### ఇ. యం. ఇ. సెంటర్‌కు రైఫిల్ ఛాంపియన్ షిప్

హైదరాబాద్, జూలై 1: ఆంధ్రప్రదేశ్ షికార్ క్లబ్ నిర్వహించిన అఖిలభారత రైఫిల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలో నిరుటి విజేత ఇ. యం. ఇ. సెంటర్‌వారు, మొత్తం 14 పోటీలలోను 9 గెల్చుకొని ఛాంపియన్‌షిప్ విలబెట్టుకున్నారు.

## మాస్కోకు ఎయిర్ మార్షల్ ఇంజనీర్ ప్రయాణం

### 10 రోజులపాటు రష్యాలో పర్యటన

న్యూఢిల్లీ, జూలై 2: భారత విమాన బలాధిపతి ఎయిర్ మార్షల్ ఏ. ఎం. ఇంజనీర్ నేడు మాస్కోకు బయలుదేరి వెళ్లారు.

యనతోగూడా మరి ఇద్దరు విమాన బలోద్యోగులు, గ్రూప్ కెప్టెన్ బి. కె. రాయ్, వింగ్ కమాండర్ హెచ్. ఎల్. కపూర్‌లు కూడా ఉన్నారు.

ఎయిర్ మార్షల్ ఇంజనీర్ రష్యాలో 10 రోజులపాటు పర్యటిస్తారు. రష్యా విమాన బలాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ కే. ఏ. వెర్నినిన్ అతిథులుగా వీరు ఉంటారు.

రష్యాలో ఉండగా ఎయిర్ మార్షల్ ఇంజనీర్ సోవియెట్ విమానబల పరిశోధక సంస్థను ఇతర సాంకేతిక వ్యవస్థలను విమాన కర్మాగారాలను దర్శిస్తారు.

## కాంగ్రెసు ఎన్నికల కార్యక్రమం

### 7 వ తేదీన కార్యవర్గ అత్యవసర సమావేశం

హైదరాబాద్, జూలై 1: వంస్థ ఎన్నికల కార్యక్రమంలో మార్పులు, జిల్లా ఎన్నికోద్యోగం ప్రకటన అంతరము ఏర్పడిన పరిస్థితిమూర్చి పరిశీలించేనిమిత్తము ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య జులై 7 వ తేదీన ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ అత్యవసర సమావేశమును ఏర్పాటుచేశారు. అధ్యక్షుని అనుమతితో ఇతర విషయాలుకూడా చర్చకు రావచ్చును.

ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షులకు జిల్లా ఎన్నికోద్యోగుల జాబితా ఇవాళ అందజేయబడింది, "నిన్న ముఖ్యమంత్రి, అర్థికమంత్రి ప్రభృతులకు అందజేయబడింది" అని శ్రీ తుటీసీదాస్ జాదవ్ చెప్పారు. నిన్న ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు ఢిల్లీ పోలేదని అన్నారు

## మార్కెట్ ధరలు

### హైదరాబాదు

హైదరాబాద్, జూలై 2: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు.

| | |
|---|---|
| 1. నన్నబియ్యం | 64/80 |
| 2. దొడ్డుబియ్యం | 50/52 |
| 3. అక్కుళ్ళుబియ్యం | 54/58 |
| 4. నంబరు 19 బియ్యం | 53/58 |
| 5. గొట్టి బియ్యం | 45/46 |
| 6. నెం. 24 బియ్యం | |
| 7. ఎస్. కె. కే.బియ్యం | |
| 8. కునుము బియ్యం | |
| 9. కె. 12 బియ్యం | 64/66 |
| 10. ఢిల్లీ భోగాలు బియ్యం | |
| 11. తెల్ల జొన్నలు | 42/46 |
| 12. చాస్తి జొన్నలు | 33/37 |
| 13. పచ్చ జొన్నలు | 36/37.25 |
| 14. మక్కలు | 140/146 |
| 15. కందులు | 56/66.50 |
| 16. ఎర్ర కందులు | 55/61 |
| 17. పెసలు | 40/43 |
| 18. మినుములు | 68/76 |
| 19. ఉలవలు | |
| 20. శనగలు | 45.50/47.50 |
| 21. ఉలవలు | 30/31.50 |
| 22. బెల్లము | 98/105 |
| 23. మిరప | 200/295 |
| 24. చింతపండు | 40/70 |
| 25. ఉల్లిగడ్డ | 22/28 |
| 26. గోధుమలు | 52/65 |
| 27. ఎర్ర గోధుమలు | |
| 28. ఒతి గోధుమలు | 52/55 |
| 29. కునుములు | 46/48.50 |
| 30. నువ్వులు | 95/110 |
| 31. ఇలాతి పలుకు చిన్నవి | 75/80.50 |
| 32. ఇలాతి పప్పు పెద్దది | 107/108 |
| 33. ఆముదాలు | 58/59 |
| 34. నల్ల గింజలు | 36/38 |
| 35. నూనె | 18.25/18.50 |
| 36. పెద్ద కందిపప్పు | 80/90 |
| 37. చిన్న కందిపప్పు | 75/80 |
| 38. పెసరపప్పు | 98/102 |
| 39. శనగ పప్పు | 62/64 |
| 40. ఎర్ర శనగ పప్పు | 53/56 |
| 41. మినపప్పు | 74/75 |
| 42. పంచ పప్పు | 52/53 |
| 43. ధనియాలు | 68/75 |
| 44. ఇలాతికాయలు | 60/62 |

### వెండి మార్కెట్

హైదరాబాదు, జూలై 2 నుండి రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధి వినాయక్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 43080.

| | |
|---|---|
| 1. వెండి 1 కిలోగ్రాము | రు. 225.00 |
| 2. „ 10 గ్రాములు | రు. 2.30 |

## మద్రాస్ మార్కెట్

### వెండి ధరలు

మద్రాసు, జూలై 2.

| | |
|---|---|
| వెండి 1 కిలోగ్రాం | రు. 230.00 |
| వెండి (చిల్లరధర) 10 గ్రా. | రు. 2.35 |

వేరుశెనగ నూనె

| | |
|---|---|
| మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాములు) రేటు | రు. 181.00 |

వేరుశెనగపిండి

| | |
|---|---|
| (72 కిలో గ్రాముల బస్తా) | 29-00 |

ఆముదం

| | |
|---|---|
| (100 కిలోగ్రాం) తిరువణ్ణామలై | రు. 148.00 |

వేరుశనగకాయలు

(మేలురకం వంట 80 కిలోగ్రాం)

| | |
|---|---|
| బోల్డు | 79—00 |
| సుపీరియర్ | 78—00 |
| ఎండుకాలపు వంట | 75—00 |

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)

| | |
|---|---|
| క్వీలన్ యం. యస్. | రు. 48—50 |
| ఆరోన్ | రు. 47—50 |
| రాజా | రు. 47—50 |

## వేరుసెనగ ఉత్పత్తి

### మరో 24 సాంద్ర వ్యవసాయ కేంద్రాలు

బొంబాయి, జులై 1: వేరుసెనగ వంట అభివృద్ధికిగాను మరో 24 సాంద్ర వ్యవసాయ కేంద్రాలను భారత ప్రభుత్వం నెలకొల్పనున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రి డా॥ రావ్‌సుబాగ్‌సింగ్ నేడు వెల్లడిచేశారు.

ఇంతకుపూర్వం కేంద్ర ప్రభుత్వం ఇట్టి కేంద్రాలను ఏడింటిని మంజూరు చేసింది. వీటిమూలంగా 1 లక్షా 70 వేల ఎకరాలలో వేరుసెనగ సాంద్ర సేద్యం కొనసాగుతోంది.

# ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

గురువారం, జూలై 4

### హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 ప్రస్తుతాంశం 7-20 హిందూస్థానీ సంగీతశిక్షణ 7-30 శ్రీ కృష్ణలీలా తరంగములు 7-45 జి, ఎస్. బాలసుబ్రహ్మణ్యం 8-15 విజయవాడవలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12-10 పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 నీహారిక: వాద్యచిత్రం విలయ విద్యాసులు 1-40 హిం. వా. 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 (హిం. వా. 6-20 చహల్‌పహల్ ఉర్దూలో కార్యక్రమం 7-15 మరాఠీ శ్రోతలకు 7-30 బి వలె 7-45 రాగం, తానంపల్లవి (మద్రాస్‌నుండి రిలే) 8-30 ఢిల్లీనుండి రిలే 8-40 విరామసంగీతం 8-45 డి. వి. పలూస్కర్ 8-55 నేటి ముఖ్యాంశం 9-15 ఉ. వా. 9-30 అఖిలభారత సంగీతపాటక కార్యక్రమం 10-35 ప్రసార సమాప్తి: జనగణమన.

### హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

(49. 02 మీటర్లు)

8-00 ఎ వలె 9-00 ప్రసారసమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ వలె 12-10 వీణ నిలయ విద్వాంసుడు 12-30 ఎ వలె 1-00 వీణ: నిలయ విద్వాంసుడు 1-30 ఎ వలె 2-00 వాతావరణ సూచన, ప్రాదేశిక సుగం సంగీత్ 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ప్రసంగము హైదరాబాద్‌నుండి రిలే) 7-45 రాగం, తానం, (మద్రాస్‌నుండి రిలే) 8-30 (ఢిల్లీనుండి రిలే, 8-40 లలిత సంగీతము 8-55 నేటి ముఖ్యాంశములు 9-15 భారతదేశం చైనాభూతం 9-30 అఖిలభారత సంగీతపాటక కార్యక్రమం 10-25 విరామ సంగీతం 10-35 ప్రసార సమాప్తి జనగణమన.

### విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని: ప్రాతస్మరణ 6-55 సూక్తి ముక్తావళి 7-15 నేటి విశేషం 7-20 చతురంగం, కందంబ కార్యక్రమం 7-30 మద్దులపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి -15 దేశభక్తి గీతాలు 8-30 కె. సి. అరుణావలం: నాదస్వరం 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానం 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 భారతదేశం చైనాభూతం: రూపకం 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-00 మద్దులపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి 1-30 ఫిల్మ్ సంగీతం 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 (హిం. వా. 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ప్రసంగము హైదరాబాద్‌నుండి రిలే) 7-45 రాగం, తానం, (మద్రాస్‌నుండి రిలే) 8-30 (ఢిల్లీనుండి రిలే, 8-40 లలిత సంగీతము 8-55 నేటి ముఖ్యాంశములు 9-15 భారతదేశం చైనాభూతం 9-30 అఖిలభారత సంగీతపాటక కార్యక్రమం 10-25 విరామ సంగీతం 10-35 ప్రసార సమాప్తి జనగణమన.

### మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది స్పాడల్‌గిల్ 7-00 ఆరుళే వాక్కు: మత గ్రంథపఠనం 7-05 వాద్య గోష్ఠి 7-10 నేటికార్యక్రమ వివరణ (తమిళం) 7-15 త.వా. 7-30 రత్నా సూర్యనారాయణ వయొలిన్ 8-00 మధురగీతం 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 మహిళామండలి స్త్రీల కార్యక్రమం 1-30 గానమంజరి 1-40 హిం.వా. 1-50 వాతావరణ సూచన, గీతమంజరి 2-00 త. వా. 2-10 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 వి. టి. రామస్వామి: వాద్య స్వరం 6-05 ప్రాంతీయ శౌయిదిగల్ 6-15 శౌయిది కురివ్వగల్ 6-20 గ్రామస్థులకు తమిళం 7-00 శౌయిది విళక్కం 7-10 తిరుచ్చి వలె 7-15 త.వా. 7-30 నాదోలి మన్రం 7-40 పాడి పయుగువోం 7-50 కాప్పుకట్టి చర్రం 8-15 గీతమంజరి 8-30 జేడియో వార్తాసమీక్ష 8-40 వాద్య సంగీతం 8-45 రివ్యూ మెన్ ఆండ్ మేటర్ 9-00 వి. సుశీల 9-30 సంగీతామృతం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

### మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-40 మద్రాసు ఎ వలె 7-15 సంగీతమంజరి 7-30 ఎ వలె 8-15 ప్రసార సమాప్తి.

(211.3, 41.90 మీ.)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం 1-00 కదంబం 1-40 గీతమంజరి 2-00 ప్రసార సమాప్తి.

(211.3, 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 వాతావరణ సూచన వాణిజ్య వార్తలు(ఆంగ్లం) 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 రత్నా సూర్యనారాయణ: వయొలిన్ 7-15 వీణ: నిలయ విద్వాంసుడు 7-30 వి. సుశీల 7-45 రాగం, తానం, పల్లవి: వాసా కృష్ణమూర్తి, వీణ 8-30 శ్రోతలు కోరిన పాటలు 8-55 నేటిముఖ్యాంశాలు 9-15 భారతదేశం: చైనాభూతం 9-30 అఖిలభారత సంగీతపాటక కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే) 10-30 ఆంగ్లమువార్త 10-35 ప్రసార సమాప్తి జనగణమన.

## ఆంధ్ర విశ్వవిద్యాలయం పరీక్షాఫలితాలు:

# ఇంజనీరింగు, ఎం. ఎస్‌సి; బి.ఏ. (ఆనర్సు), బి.ఎస్‌సి. (ఆనర్సు), బి.ఏ; బి.ఎస్‌సి (స్పెషల్)

వాల్తేరు, జులై 1: 1963 మార్చి—ఏప్రిల్‌లలో ఆంధ్ర విశ్వవిద్యాలయం జరిపిన ఇంజనీరింగు (పాత నిబంధనలు) పరీక్షలు, బి. ఏ (ఆనర్సు), బి. ఎస్‌సి (ఆనర్సు), ఎం. ఎస్‌సి, బి. ఏ (స్పెషల్), బి.ఎస్ సి (స్పెషల్) డిగ్రీ పరీక్షల తాలూకు మొదటి సంవత్సరం ఫలితాలు ప్రకటించబడినవి. బి. కాం (ఆనర్సు) పార్టు I ఫలితాలు, బి. కాం (స్పెషల్) మొదటి సంవత్సరం ఫలితాలు తర్వాత ప్రకటించబడతాయి.

### ఇంజనీరింగు మొదటి పరీక్ష

(పాత నిబంధనలు)

#### పార్టు 1

మొత్తం రీక్ష: ఎవరూ నెగ్గలేదు.

మాథమాటిక్సు I: 539 41 42 45 46 53 54 67 68 72 74 91 93 94.

మాథమాటిక్సు II: 542 68 81 87 88 91 94 98 99 610.

ఫిజిక్సు: 539 40 41 42 43 45 48 49 50 51 57 62 63 65 79 80 81 84 85 91 92 94 95 97 601 05.

కెమిస్ట్రీ: 539 40 42 43 45 47 48 50 51 55 57 59 60 63 65 66 67 68 76 77 80 84 85 86 95 601.

ఎన్లయిడ్ మెకానిక్స్ I: 539 45 48 49 52 66 68 83 86 92 92—ఎ 95 99 601 08.

సివిల్ ఇంజనీరింగ్ I: 539 40 41 42 43 45 48 51 55 57 63 65 66 67 68 73 77 78 80 84 85 92 92—ఎ 96 600 01.

మెకానికల్ ఇంజనీరింగ్ I, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ I: 539 41 42 56 61 63 64 66 68 71 78 80 84 85 89 91 92 92— ఎ 94 605.

ప్రాక్టికల్ జామెట్రీ: 539 40 41 42 43 45 50 63 64 65 67 68 70 75 76 78 80 91 93 601 06 08 09.

బిల్డింగ్ డ్రాయింగ్: 539 40 41 43 45 52 66 84 85 90 97 604 06 07.

మిషిన్ డ్రాయింగు: 539 40 41 42 43 80 84 85 604.

సర్వేయింగు: 539 40 41 42 43 68 84 85 603.

వర్క్‌షాపు: 539 40 41 42 43 84 85.

#### పార్టు-II

మొదటి తరగతి: 612 13 20 21 23 28 30 33 43 44 46 48 51 64 71 83 84 86 89 92 93 708 10 11 15 32 37 40 45 49 51 56 59 61 62 78 79 85 97 807 08 09 10 11 13 16 18 19 20 25 26 27 36 37 39 42 43 44 51 53 59 74 82 84 90 91 93 94 95 901 05 14 16.

రెండవ తరగతి: 611 15 17 18 19 25 31 32 35 50 53 55 57 59 61 65 66 68 69 70 72 73 74 76 77 78 79 80 85 88 90 91 94 95 96 98 700 02 03 04 05 06 07 14 16 17 18 19 20 21 22 23 24 25 26 30 33 35 38 39 41 43 44 46 50 54 65 67 69 70 72 74 84 88 800 01 02 03 04 05 14 15 21 22 24 29 30 32 33 46 47 54 55 56 58 61 63 64 65 67 68 69 79 81 86 89 92 96 97 909 12 18 22.

మాథమాటిక్సు III: 616 22 29 37 38 39 40 42 45 47 60 75 82 87 713 27 31 34 36 42 47 52 53 55 58 63 64 75 76 77 80 82 89 93 96 812 28 31 35 41 45 48 50 52 60 66 71 72 75 77 83 85 98 900 03 04 06 08 10 13 15 17 19 20 21 23 27 28 31.

ఎన్లయిడ్ మెకానిక్స్ II: 616 22 29 37 38 39 40 42 47 49 56 63 67 75 82 87 701 13 27 31 34 36 42 47 52 55 58 60 75 76 77 80 82 89 90 91 92 93 95 99 812 23 28 35 41 50 60 66 70 71 72 75 77 85 87 98 900 03 04 06 08 10 13 15 17 19 20 21 23 26 27 28.

సివిల్ ఇంజనీరింగ్ II: 622 24 27 36 37 39 40 42 47 49 54 56 60 63 67 75 87 701 12 13 27 28 34 47 

# భారతీయ సంస్కృతితో నూతన విజ్ఞానం మేళవింపు

## మేధావుల కర్తవ్యం: నెహ్రూ ఉద్బోధ

కలకత్తా, జూలై 1: పాశ్చాత్యదేశాలు అభివృద్ధి చేసిన సైన్సు, టెక్నాలజీలను భారతీయసంస్కృతితో మేళవించుట మెట్లాగన్న దే భారతీయ మేధావులను నేడు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అనీ, మన దేశం కూడా ఇతర దేశాలతో పాటు పురోగమించటం అత్యవసరమనీ ప్రధానమంత్రి నెహ్రూ నే డిక్కడ అన్నారు.

భారతీయసంస్కృతిభవనం నవమ వార్షికోత్సవాలను ప్రారంభిస్తూ ప్రధానమంత్రి ఇట్లా అన్నారు. ప్రపంచం బహుముఖంగా మారిపోతున్నది. మనం పూర్వపుఛాయతో తృప్తిపడి వుండటానికి వీలు లేదు. అంతర్జాతీయ, జాతీయభావాలకు వైరుధ్యం లేదు. అందుచేత అంతర్జాతీయతాభావం పెంపొందించుకోవటం అవసరం. మనకు ఎటువంటి వాగిరకత అవసరమో మన మేధావులు ఆలోచించాలి. ఈనాడు అన్నిటికంటే ముఖ్యమైన సమస్య ప్రపంచం అస్తిత్వానికి సంబంధించినట్టిది. ప్రతిదేశమూ, ప్రతిమనిషీ ఆసమస్యను ఎదుర్కొంటున్నాయి. దేశం అభివృద్ధి చెందాలంటే భౌతికశక్తి ఒక్కటొకటు కావలసింది. ఆర్థికస్థితిమితం, పారిశ్రామికసౌభాగ్యం అవసరం. సైన్సు, టెక్నాలజీలో అభివృద్ధి సాధించకుండా ఏదేశమూ సౌభాగ్యం పొందజాలదు. అణుశక్తి పుంది. దానిని మానవకల్యాణానికీ, మానవ మారణహోమానికీకూడా వాడవచ్చు. అణ్యాయుధాలు ప్రపంచ వినాశాన్ని తీసుకురాగలపుకాబట్టి అణువిజ్ఞానశాస్త్రాన్ని పూర్తిగా నిషేధించాలనటం అవివేకం. అణుశక్తిని అదుపులో వుంచి నత్యోజనాలకు మరి యోగించుకోవాలి. ప్రతి వ్యక్తి సుఖంగా జీవించటానికీ, ఆత్మాభివృద్ధి పొందటానికీ అనువైన సామాజిక వ్యవస్థను మనం రూపొందించుకోవాలి. నర్వ మానవ సమానత్వంలేని సమాజ వ్యవస్థ ప్రజాస్వామ్యం సహించజాలదు, మరదేశంలో మేధాశక్తి తగ్గిపోతున్నట్లు కనిపిస్తుంది. ఇది చాలా ప్రమాదకరం. ఒకానొకప్పుడు మనదేనన్నులు ఆయుర్వేదం, యునాని వైద్యశాస్త్రంలో ఎంతో అభివృద్ధి సాధించారు. కాని ఈనాడు తగు పరిశోధనా, పరిశోధనాలేక శాస్త్రీయదృక్పథం లోపించింది. సంస్కృతభాష ఒకానొకప్పుడు వ్యవహారభాషగా వుండేది. ఈనాడ్ అది తన ప్రాముఖ్యతను కోల్పోతోంది. దైనందిన జీవితంలోనే మేధస్సును వినియోగించి తగ్గిపోతూ వుండవచ్చు. ఇది మనకు గానీ మిగతా దేశాలకు గానీ సంబంధించిన విషయం. ఇటువంటి ఆటంకాలను అధిగమించి జనశక్తిని పెంపొందించుకోవలసి వుంటుంది. లేకపోతే మనం మందకొడి కావలసి పోతాము.

### రామకృష్ణ మఠంవారి మానవసేవ

ప్రధానమంత్రి నేడు దక్షిణ కలకత్తాలో రామకృష్ణమఠం సేవా ప్రతిష్ఠానంలో ఒక కొత్త జనరల్ ఆస్పత్రి విభాగానికి ప్రారంభోత్సవం జరిపారు. ఆ సందర్భంలో ప్రధాని ఈ మఠంవారు చేస్తున్న మానవసేవను ప్రశంసించి, వారి ప్రతి ప్రయత్నం ఫలప్రదం కావాలనే శుభాకాంక్షను వెల్లడించారు.

స్వర్గీయ బి. సి. రాయ్‌పేరు నిర్మించే ఒక బాలుర ఆస్పత్రికి ప్రధాని నేడు శంకుస్థాపన చేస్తూ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య స్థాపనవేళారు. డాక్టర్ రాయ్ వైద్యుడుగా, రాజకీయవేత్తగా, పరిపాలనాదక్షుడుగా ఎంతో గణనాపాత్రుడనీ ప్రజల సుఖక్షేమాలకంటే ఆస్తమైనది వారికి ఇంకొకటి లేదనీ, అందుచేత ఆయనపేరను ఒక ఆస్పత్రిని, అందులోనూ బాలలకోసం, నిర్మించటంకంటే మంచి పని మరొకటి వుండదనీ ఆ సందర్భంలో ప్రధాని అన్నారు.

కాంగ్రెస్ ఎన్నికలు:

# జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లు

## జాధవ్ ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్; జూన్ 30: ఆంధ్రప్రదేశ్‌లో సంస్థాగత ఎన్నికలు నిర్వహించటానికి ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరుగా కాంగ్రెసు కార్యనంఘముచే నియమించబడిన శ్రీ తుకారీదాస్ జాధవ్ నేడు గాంధీభవనంలో పత్రికలవారికి జిల్లా ఎన్నికోద్యోగుల పేర్ల జాబితాను జారీచేశారు.

శ్రీకాకుళం, నల్గొండ, కడపజిల్లాలలో మాత్రము అక్కడి కాంగ్రెసువారు జిల్లా రిటర్నింగ్ ఆఫీసరుగా ఒకటేపేరును ఇవ్వగలిగారు. తక్కిన 18 జిల్లాలకు—అక్కడి కాంగ్రెసువారిలో ఏకాభిప్రాయము లేనందున, రాష్ట్రేతరులను జిల్లా ఎన్నికోద్యోగులను శ్రీ జాధవ్ నియమించారు.

జిల్లా ఎన్నికోద్యోగుల జాబితా: శ్రీకాకుళం—శ్రీ ఎం. వైరాగినాయుడు; నల్గొండ—శ్రీ గోపాలయ్యార్; కడప—శ్రీ పి. బండెడ్డి; చిత్తూరు—శ్రీ పి. ఎన్. రుక్(ఎం. ఎల్. సి); నాగపూర్; గుంటూరు—(ఎం. బి. పాటిల్ (ఎం. పి; మహారాష్ట్ర); కర్నూలు—శ్రీ బాలకృష్ణ వాస్నిక్ (ఎం. పి; నాగపూర్); హైదరాబాద్, నిజామాబాద్ నగరము—శ్రీ జె. ఎస్. వాసనిక (ఎం. పి; అస్సాం); హైదరాబాద్ జిల్లా—శ్రీ ఈశ్వరదేశ్‌ముఖ్ (ఎం. ఎల్. సి, వాగపూర్); విశాఖపట్నం—గోపీనాథ్; గుంటూరు (జైపూర్), మహబూబ్‌నగర్—శ్రీ జైరాజ్ జాన్ విజిమ్ (ఢిల్లీ), అనంతపురం—శ్రీ కౌశల్‌కుమార్ శర్మ (జైపూర్), నెల్లూరు—శ్రీ మన్‌ఫూల్‌సింగ్ (జైపూర్), వరంగల్—శ్రీ టి. ఎస్. కుంద్ర (ఢిల్లీ), కృష్ణాజిల్లా—శ్రీ నుర్తిసింగ్ (ఢిల్లీ), తూర్పు గోదావరి శ్రీ భగవంత్‌సింగ్ (ఢిల్లీ), ఖమ్మం—శ్రీ జగన్నాథ పహడియా (భరత్‌పూర్), పశ్చిమ గోదావరి—శ్రీ పరేసింగ్ (ఢిల్లీ), నిజామాబాద్—శ్రీ వినోద్‌శంకర్ వరికీ (రాజస్థాన్), ఆదిలాబాద్—శ్రీ స్వామి ఆత్మబోధ్ (ఢిల్లీ), కరీంనగర్—డా॥ కుంద్రాస్ జాఫారియా (ఢిల్లీ), మెదక్—శ్రీ భీమ్‌సింగ్ (ఎం. ఎల్. ఎ; రాజస్థాన్).

### కార్మిక సంఘాలు

హైదరాబాద్, జూలై 1: కృష్ణాపత్రిక ఉద్యోగుల యూనియన్ బరోడా బ్యాంకు ఉద్యోగుల యూనియన్ (హైదరాబాద్) స్టెవడోర్ వర్కర్ల యూనియన్ కాకినాడ, హైదరాబాద్ పి. డబ్ల్యు. డి. వర్కుషాపు, స్టోర్సు టెంపరరీ మెస్ట్రీల యూనియన్, హైదరాబాద్, జాతీయ జవుళి కార్మికసమితి, గుంతకల్లు కార్మిక సంఘాల చట్టముక్రింద నమోదు అయ్యాయి.

# స్థలదురాక్రమణలను ప్రభుత్వం సహించదు

## గుడిసెవాసులకు మంత్రి శ్రీ ఆలపాటి హెచ్చరిక: కొరెటపాడుమురికివాడనిర్మూలనపథకంశంకుస్థాపన

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, జూలై 1: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రైవేటు ఆస్తిపాక్కులనుకూడా సంరక్షిస్తుంది, దురాక్రమణలను సహించదు అని మున్సిపల్ పరిపాలన శాఖామాత్యులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య హెచ్చరించారు.

గుంటూరు పురపాలక సంఘంవారు రూపొందించిన కొరెటపాడు మురికివాడల నిర్మూలన పథకం అమలు కునన్న శంకుస్థాపన చేస్తూ మంత్రి శ్రీ ఆలపాటివెంకట్రామయ్య ఇలా అన్నారు: గుడిసెల్లో నివసించేవారు తాము ప్రైవేటులేక ప్రభుత్వస్థలాన్ని ఆక్రమించుకో గలమని, తమను ఆక్రమించుకొన్న స్థలాలనుండి తొలగించడాని ముందు తమకు ప్రత్యామ్నాయంగా స్థలం చూపించబడుతుందనే ఆపోహలో, స్వార్థముతోగూడిన రాజకీయ ప్రచారానికి లోనయి పెడదారిని పటవద్దని హెచ్చరిస్తున్నాను. ఈ ఆపోహకు సంబంధించిన జి. ఓ. ను ప్రభుత్వము రద్దుచేసింది, మురికివాడల నిర్మూలన పథకాన్ని పెద్దపత్తున అమలు జరుపడాని పూనుకుంది."

టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీ జగన్నాథరావు తమ నివేదికను సమర్పిస్తూ, కేంద్ర ప్రభుత్వమువారు ఖర్చులో 50 శాతము ఋణంగాను, 25 శాతము ఉచిత గ్రాంటుగాను, రాష్ట్ర ప్రభుత్వమువారు 25 శాతము ఉచిత గ్రాంటుగాను యిస్తారని వెల్లడించారు. తరువాత మంత్రి ఆలపాటి వెంకట్రామయ్యగారు రు 6½ లక్షల ఖర్చుతో నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్‌కు శంకుస్థాపన చేశారు. డిప్యూటి కమీషనర్ శ్రీ కె సత్యనారాయణరావు నివేదికను సమర్పిస్తూ, మార్కెట్ పథకం వివరాలను తెల్పారు. ఈ సందర్భంగా జరిగినసభకు శ్రీ చేబ్రోలు హనుమయ్య అధ్యక్షతవహించారు, శ్రీ సూర్యనారాయణరావు కృషిని మంత్రి శ్రీ ఆలపాటి ప్రశంసించారు.

తదనంతరం గాంధీపార్కులో పిల్లలకుగాను ఏర్పాటుచేసిన 'ఆర్నమెంటల్ షెల్డ్‌బ్యాండ్ స్టాండ్'కు మంత్రి ఆలపాటి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగినసభకు శ్రీ ఎన్. వి. ఎల్, నరసింహారావు అధ్యక్షత వహించారు.

# అణ్వస్త్రపాటవ పరీక్షా నిషేధం

## సమితికార్యదర్శికి భారత విజ్ఞాపన

న్యూయార్క్, జూలై 1: మాస్కోలో జరగనున్న అగ్రరాజ్యాల సమావేశంలో అణ్వస్త్రపరీక్షా నిషేధంపై ఒప్పందం కుదరగల అవకాశాలు లేకపోలేదని భారతప్రభుత్వం భావిస్తున్నది.

ఈ ఒప్పందం కుదరవలసిన ఆవశ్యకతపై భారతప్రభుత్వం సమితి కార్యదర్శికి ఒక మెమొరాండం అందజేసింది. ఈ సమస్యను సమితి ఎజెండాలో చేర్చవలసిందిగా కోరింది.



జూన్ 30న ప్రశంసనీయంగా నాట్యప్రదర్శన లిచ్చిన అమెరికన్ పౌరుడు శ్రీ నలనజన్‌కు కళారంజని (మద్రాసు) తరఫున రిటైర్డు సుప్రీంకోర్టు జడ్జి శ్రీ టి. ఎల్. వెంకట్రామయ్యార్ బహుమతిప్రదానం చేస్తున్నప్పటి చిత్రం. శ్రీ నలనజన్ చిదంబరం సమీపంలోని కట్టుమన్నార్ కోయిల్‌లో శ్రీ ముత్తుకుమారస్వామిపిళ్లయివద్ద 4 ఏండ్లు భరతనాట్యం నేర్చుకున్నారు; అమెరికాలో భరతనాట్య ప్రదర్శనలిచ్చి, భారతీయ నృత్యాలలో అమెరికనులకు చాలా ఆసక్తికలిగించారు.

# తారాపూర్ అణువిద్యుత్ కేంద్రానికి అమెరికాచే 8 కోట్ల డాలర్లు మంజూరు

## తొలిదశలో రు. 7 కోట్ల యురేనియమ్ ఇంధనాన్ని సరఫరాచేసే అవకాశం

న్యూఢిల్లీ, జూలై 1:

ఇండియాలో తారాపూర్ వద్ద నిర్మించబడే తొలి అణువిద్యుచ్ఛక్తి కేంద్రానికి 80 మిలియన్ల డాలర్లు (38 కోట్ల 10 లక్షల రూపాయలకు సమానమైన అమెరికన్ ధనం) అప్పుగా ఇస్తున్నట్లు రాయబారి జాన్ కెనెత్ గాల్‌బ్రేత్ నేడు ప్రకటించారు. తారాపూర్ బొంబాయికి ఉత్తరంగా 62 మైళ్ళ దూరాన ఉన్నది. వాషింగ్టన్‌లో అంతర్జాతీయ అభివృద్ధి సంస్థవారుకూడా ఇదే ప్రకటనను చేశారు.

భారత అణుశక్తి కమిషన్‌వారు నిర్మించతలపెట్టిన ఈ తారాపూర్ అణు విద్యుత్కేంద్రం 3,80,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయగలదు. దీని నిర్మాణం పూర్తి అయినప్పుడు ప్రపంచంలోగల రెండు అతిపెద్ద అణువిద్యుచ్ఛక్తి కేంద్రాలలో ఒకటి అవుతుంది. ఇంత పెద్ద విద్యుచ్ఛక్తి కేంద్రం ఇదే అవుతుంది. ఇక్కడ ఉత్పత్తి అయే విద్యుచ్ఛక్తి మహారాష్ట్ర, గుజరాత్‌రాష్ట్రాలకుసరఫరా అవుతుంది. ఇందుకుగాను ఈ రెండురాష్ట్రాల విద్యుచ్ఛక్తి సౌకర్యాలను కలుపుతారు. బొంబాయి, అహ్మదాబాదు నగరాలలోని భారీ పరిశ్రమలకు దీనినుంచి విద్యుచ్ఛక్తి లభిస్తుంది.

ఈ 38,10.00.000 రూపాయల (80 మిలియన్ల డాలర్ల)విదేశీ ద్రవ్యఋణం అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సంస్థ (యు. ఎస్. ఏ. ఐ. డి.) వరంగా లభిస్తుంది. ఈ ఋణాన్ని 40 సంవత్సరాలలో తీర్చుకోవచ్చు. మొదటి పదిళ్ళు అసలులో ఏమీ చెల్లు చేయనక్కర్లేదు. దీనికి సంవత్సరానికి నూటికి ముప్పావలా లెక్కను కాతారుసుం మాత్రం ఉంటుంది. ఇది గాక, అమెరికాప్రభుత్వం ఈ అణు విద్యుచ్ఛక్తికే ద్రానికి తొలి దశలో యురేనియమ్ ఇంధనంకూడా అందజేస్తుంది. ఈ ఇంధనం కిమ్మతు 7,14,00,000 రూపాయలు (15 మిలియన్ల డాలర్లు) ఉంటుంది. ఈ కిమ్మతును దీర్ఘకాలిక వాయిదాలలో చెల్లించే ఏర్పాటుచేస్తారు. అప్పుడు ఈ ప్రాజెక్టుకి అమెరికా సహాయం మొత్తం 45,24,00,000 రూపాయలు (95 మిలియన్ల డాలర్లు) అవుతుంది.

ఈ యంత్ర నిర్మాణానికీ, తొలిదశ ఇంధనం ఖర్చు కాకుండా 54 33,46,000 రూపాయలుదాకా అవుతుందని అంచనావేయబడింది. స్థానిక ఖర్చులు 16 23,46,000 రూపాయలుదాకా ఉంటుంది. దీనిని భారత ప్రభుత్వం భరిస్తుంది.

ప్లానింగు కమిషన్ అణువిద్యుచ్ఛక్తి కేంద్ర నిర్మాణాన్ని 1958 ఆగస్టులో ఆమోదించింది. ఇది మూడవ ప్రణాళికలో చేర్చబడింది. ఈ ప్రణాళిక ప్రస్తుత సంవత్సరానికి అయే ఖర్చును గురించి, ఇటీవల జరిగిన ఎయిడ్ ఇండియా క్లబ్బు సమావేశానికి అందజేసిన ప్రాజెక్టుల జాబితాలో తారాపూర్ అణువిద్యుచ్ఛక్తి కేంద్రం కూడా ఒకటి. ఈ కేంద్రాని తారాపూర్‌వద్ద నెలకొల్పాలన్న నిర్ణయం 1960 సంవత్సరంలో పార్లమెంటులో ప్రకటించబడింది. 1961 ఆగస్టులో దీని నిర్మాణానికి వివిధ దేశాలనుంచి టెండర్లు స్వీకరించబడినవి. 1962 సెప్టెంబరులో ఇంటర్నేషనల్ జనరల్ ఎలెక్ట్రిక్‌అనే అమెరికన్ కంపెనికి ప్రాథమిక అంగీకార లేఖ నంపబడింది. ఈ కంపెనికి అణు విద్యుచ్ఛక్తి యంత్రాలయాల నిర్మాణంలో మంచి అనుభవం ఉన్నది.

ఈ తారాపూర్ కేంద్రానికి పెట్టుబడి వావాని 1961 లో భారత్ అమెరికాను అదికార స్థాయిలో అడిగింది. 1962 నవంబరులో ఋణదరఖాస్తు పంపబడింది. భారత్ అణుశక్తి కమిషన్ ప్రతినిధులు, అమెరికా ప్రభుత్వ ప్రతినిధులు దీనిని గురించి గత కొంతకాలం, వసంత ఋతువులో సమాలోచనలు జరిపారు. యు. ఎస్. ఏ. ఐ. డి. కి ఈ విషయంలో అమెరికా అణుశక్తి కమిషన్, బర్న్స్ అండ్ రో కన్సల్టింగ్ ఇంజనీరింగ్ సంస్థ (అమెరికా) తోడ్పడినవి. తారాపూర్ కేంద్రానికి రక్షణలను గురించిన ఒప్పందం రెండు రోజుల క్రితం జరిగింది.

ఈ యంత్ర నిర్మాణంలో అనేక సాంకేతిక, శాస్త్రీయ, ఆర్థిక సమస్యలు, పరిష్కరించవలసి ఉంటుందని చెబుతూ రాయబారి గాల్‌బ్రేత్ అట్లాంటా జాగ్రత్తగా పథకాన్ని రూపొందించుకోవలసిన ప్రాముఖ్యాన్ని నొక్కివెప్పారు. తొందరపడకుండా నిర్ణయం చేయటంవల్ల ఈ యంత్రాన్ని ఉన్నత సాంకేతిక ప్రమాణాలతో నిర్మించవచ్చును. తత్ఫలితంగా కలిగే ఆర్థిక పొదుపు అందరికీ పేరుతెస్తుంది" అన్నారాయన.

ఈ 3,80,000 కిలోవాట్ యంత్రంలో 1,90,000 కిలోవాట్ల బాయిలింగ్ వాటర్ తరహా అణు రియాక్టర్లు ఉంటవి. ఈ రియాక్టర్లను కొద్దిగా మేలుకరవు యురేనియమ్ ఇంధనంతో నడిపిస్తారు. ఇవి అధిక పీడనపు ఆవిరిని జనింపజేస్తవి. ఈ ఆవిరి 1500 ఆర్. పి. ఎమ్. టెండమ్ మిశ్రమ టర్బైన్ జనరేటర్లు రెండిటిని నడుపుతుంది. ఈ జనరేటర్లలో ఉత్పత్తి అయిన విద్యుచ్ఛక్తి యంత్రంలోని ముఖ్య ట్రాన్స్ ఫార్మర్లగుండా 230 కిలోవాట్ల ఓల్టేజిగల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌మిషన్‌లోకి పంపబడుతుంది.

ప్రపంచంలో అనేక విద్యుదుత్పత్తి కేంద్రాలలో ఉపయోగించిన బాయిలర్ వాటర్ అణు రియాక్టర్ల వంటివాటినే తారాపూర్ కేంద్రములోకూడా ఉపయోగిస్తారు. కాగా ఈకేంద్రములో అనేక ఆధునిక సాంకేతిక పరికరాలు అమర్చబడుతున్నవి.

లోడెగాబే(కాలిఫోర్నియా)లో 3,13,000 కిలోవాట్ల ఒకే ఒక బాయిలింగు రియాక్టరును అమర్చుతున్నారు. ఇంకా ఇటువంటివే జర్మనీలో ఒకటి (2,37, కిలోవాట్లు) ఇటలీలో ఒకటి (1,50,000 కిలోవాట్లు) ప్రస్తుతము నిర్మాణంలో ఉన్నవి. డ్రెస్‌డెన్ (ఇటాలియ్) లో నిర్మాణమైన 208 కిలోవాట్ల బాయిలింగ్ వాటర్‌టైపు విద్యుత్కేంద్రము 1960 నుంచి వ్యాపారస్థాయిలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేస్తున్నది.

తారాపూర్‌కేంద్రం 1967 నాటికి నిర్మాణం పూర్తి అయినప్పుడు ప్రపంచంలో రెండు పెద్ద అణు విద్యుదుత్పత్తి కేంద్రాలలో ఒకటి అవుతుంది. మొదటిది ఇంగండులో హింక్లీ పాయింట్‌లో ఉన్నది. న్యూయార్కు నగరంలో కన్సాలిడేటెడ్ ఎడిసన్ కంపెనీ ఒకటి, వేల్స్‌లోని నైలా హెడ్‌లో మరొకటి వీటికంటే పెద్దవాటిని నిర్మించటానికి సన్నాహాలు జరుపుతున్నవి.

ఈ రోజు పత్రికా విలేఖరుల సమావేశంలో అమెరికా అప్పులను ప్రకటిస్తూ రాయబారి గాల్‌బ్రేత్ ఇట్లా చెప్పారు:

"ఆయాలో పరమాణుశక్తి అభివృద్ధిలో భారత్ అధికృతకు తారాపూర్ అణు విద్యుదుత్పత్తి కేంద్రం విదర్శనం. ఈ భారీ అయిన ఉత్తేజకరమైన పథకానికి సహాయం చేయటంలో అమెరికాకు ఆత్మ విశ్వాసాన్ని కలిగించిన మీ అణుశక్తి కమిషన్‌ద్వారా భారత్‌లో సాగుతున్న అణుశక్తి పరిశోధన, అభివృద్ధిలో మీరు సాధించిన విజయానికి ఇది గీటురాయి."



వింబుల్డన్ టెన్నిస్ పోటీలలో గత 26 న బ్రిటిష్ ఆటగాడు రోజర్ టైలర్, భారతదేశానికి చెందిన ప్రేమ్‌జిత్‌లాల్‌ను ఓడించారు. లాల్ బంతి అందుకోవటాన్ని చిత్రంలో చూడవచ్చు.

# శ్రీశైలం ప్రాజెక్టు శంకుస్థాపన

## ముఖ్యమంత్రి వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 1: "శ్రీశైలం ప్రాజెక్టుకు 180 శ. కో. ఘ. అడుగుల నీరు వి యోగం అయ్యేట్లు నిర్మాణం కావాలని కేంద్రప్రభుత్వం సూచించారు. డాం ఎత్తుతో దీనికి సంబంధంలేదు అయితే వారు ఏ పద తిని అనుసరించి ఆ విధంగా వ్రాశారో చెప్పవలసిందిగా వివరణఅడిగాం" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులకు శంకుస్థాపన విషయమై వారిలా చెప్పారు.

"రాష్ట్రపతి జూలై 20 నుంచి ఆగస్టు 10 వరకూ హైదరాబాదులో ఉన్నప్పుడు ఈ కార్యక్రమం ఏర్పాటుచేయమని మన ప్రధాన మంత్రి వ్రాశారు. వారి ఏలేదీ నీలో తెలుపవలసిందిగా వ్రాశాము. వారి సమాధానానికి నిరీక్షిస్తున్నాము."

బలిమెంవద్ద ఎగువ నీటిరు ప్రాజెక్టు నిర్మాణం చురుకుగా సాగిపోతున్నదని తమ ఇంజనీర్లను కొందరిని అప్పుడే అక్కడికి పంపామని ముఖ్యమంత్రి అన్నారు. ఇంజనీర్ల సంఖ్య అప్పుడే మిగులు కన్పిస్తోందని అదే విధంగా వైద్యులసంఖ్య ఇప్పుడు 200 దాకా కొంతగా వున్నా, అవి కూడా మిగులుగాకీ రాగలరని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీలో చీలికలు

## బెంగాల్, పంజాబు రాష్ట్రాలలో చైనా అనుకూల ప్రాబల్యం

## పశ్చిమ బెంగాల్‌లో పోటీ పార్టీ నే నడుపుతున్నట్లు జాతీయ సమితిలో వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 1; ప్రధాన కార్యదర్శి అంటూ లేకుండానే పార్టీ వ్యవహారాలను కొంతకాలంపాటు నడిపించుకుంటూ వుండడానికి భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సంఘం నిర్ణయించుకున్నది. ఈసారి ఈ సంఘం సమావేశంలో ఈ కార్యదర్శి వ్యవహారం చర్చకు వస్తుంది.

పార్టీ నచివాయాలనికి శ్రీ ఏ. ఎస్. జోషి, శ్రీ రోమేష్‌చంద్రలను సభ్యులనుగా ఈ జాతీయ సంఘం నియమించింది. ఈఏర్పాటుతో ఈ పార్టీ నచివాలయం బలం 7కు పెరిగింది. ఇంతకుముందు శ్రీయుతులు డాంగే: భూపేశ్ గుప్త, గోవిందన్ నాయర్ డా॥ అహ్మద్, యోగేశ్ శర్మలు ఇందులో సభ్యులుగా వున్నారు.

ఈ జాతీయ సంఘం ఈ సందర్భంలో పార్టీ ఆదేశాన్ని తిరస్కరిస్తున్నకమ్యూనిస్టులను గూర్చి గూడా చర్చించింది. పంజాబులోను, బెంగాలులోను ఇట్టి వర్గాలు వుండటాని గూర్చి ఆందోళనను అభివ్యక్తంచేసింది. ముఖ్యంగా బెంగాలులో అధికారపార్టీవర్గాలకు, పోటీవర్గాలు నెలకొల్పబడి నడపబడుతున్నట్లు శ్రీ గోవిందన్ నాయర్ ఈజాతీయ సంఘానికి నివేదించారు. పార్టీని దెబ్బకొట్టాలనే ఉద్దేశంతో ఇట్లు రెచ్చిపోతున్న వారిపై క్రమశిక్షణ చర్య తీసుకోవాలని ఈ సంఘంలో అధిక సంఖ్యాకులు భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

యుగోస్లావ్ కమ్యూనిస్టుపార్టీతో సంబంధాలు పెట్టుకోవలసిందిగా శ్రీ మోహన కుమారమంగళం ఒక వేదికను నమర్పించారు. అయితే జాతీయ సంఘం దానిపై చర్చ జరిగే అవకాశం వున్నట్లు కల్పించడంగాదు. బెరేనీ కాల్పులపై వివరణ జరిపించాలంటూ ఈ జాతీయ సంఘం ఒక తీర్మానం చేసింది.

# రష్యా రాయబారి కార్యాలయోద్యోగి

## గూఢచారిపని చేసినందుకు అమెరికానుంచి బహిష్కృతి

వాషింగ్టన్, జూలై 1: రష్యన్ రాయబారి కార్యాలయంలో పనిచేస్తున్న శ్రీ గెన్నాడి సెవాస్తనోవ్‌నే ఉద్యోగిని వెంటనే రష్యాకు తీసుకు పోవలసిందిగా అమెరికాప్రభుత్వం సోవియట్ ప్రభుత్వాన్ని కోరింది.

ఇతను అమెరికా గూఢచారి చర్యలు కొనసాగించడమేగాక, ఆ గూఢచారపనుల కోసం అమెరికాప్రభుత్వంక్రింద ఉద్యోగం చేస్తున్న ఒక విదేశీయుణ్ణి ప్రోత్సహించినట్లుగూడా అమెరికా రష్యాకు వ్రాసిన ఒకలేఖలో ఆరోపించింది.

ఈ వ్యవహారాన్ని గురించి అమెరికా విదేశాంగశాఖ ఉపకార్యదర్శి శ్రీ రిచర్డ్ డేవిస్, సోవియట్ రాయబారి కార్యాలయ వ్యవహార్త శ్రీ జార్జి కోర్నియెంకోతో చర్చించారు.

అయితే రష్యా రాయబారి కార్యాలయం మాత్రం అమెరికా ఈ ఆరోపణలు నిరాధారమైనవని ప్రకటించింది.

# న్యూయార్క్ పతిమార్కెట్

న్యూయార్కు, జూలై 1: అక్టోబరు వాయిదాధరలు నేడు ఇలా వున్నవి:

| | |
|---|---|
| ప్రారంభం ధర | 33.30 |
| ముగింపు ధర | 33.22 |

# భారత ప్రభుత్వము

**4 పర్సెంటు ఋణము 1969—జారీవిలువ రు. 99-50 లకు రు. 100 (నామినల్) చెల్లింపు తేది 8 మేనెల 1969.**

**4½ పర్సెంటు ఋణము 1973—జారీవిలువ రు. 100-00 లకు రు. 100 (నామినల్) చెల్లింపు తేది 22 జూలై 1973.**

పై రెండు ఋణములకు చందాల వసూలు ఒకే దఫా ప్రారంభింపబడి (నుమారు) రు 225 కోట్ల మొత్తమునకు పరిమితము చేయబడును. చందాలు (i) రొఖము/చెక్కు లేక (ii) 2½ పర్సెంటు 1953-63 హైదరాబాదు ఋణము సెక్యూరిటీలు, హైదరాబాదు, బిహార్, బొంబాయి, మధ్య భారత్, మధ్యప్రదేశ్, మైసూరు, సౌరాష్ట్ర, తిరువాన్కూరు, కొచ్చిన్, ఉత్తర ప్రదేశ్ 4 పర్సెంట్ 1963 సం॥; స్టేట్ డెవలప్‌మెంట్ ఋణములు; మద్రాసు, వెస్ట్ బెంగాల్ యొక్క 1963 సం॥ 4 పర్సెంట్ ఋణము లేక మైసూరు ప్రభుత్వపు 4 పర్సెంట్ 1953-63 సం॥ మార్పుదల ఋణములుగాను అంగీకరింపబడుతుంది. హైదరాబాద్ 2½ పర్సెంటు 1953-63 సం॥ ఋణము తప్ప, మిగత ఋణములన్నియు మార్పునకై సమాన విలువకు అంగీకరింపబడును. హైదరాబాద్ 1953-63 ఋణము మాత్రము మార్పుదలకు రు 85-71 కి రు 85-00 (ఒ. యస్. రు 100) వంతున అంగీకరింపబడును. మార్పుదలకు దళుకు పరచిన హైదరాబాద్ 1953-63 సం॥ 2½ పర్సెంట్ ఋణము మీదను, హైదరాబాద్ 4 పర్సెంటు 1963 సం॥ స్టేట్ డెవలప్‌మెంటు ఋణము మీదను, మైసూరు గవర్నమెంటు 4% 1953-63 సం॥ మార్పుదల ఋణము మీదను, వడ్డీ ఆయా రేట్లప్రకారం 21 జూలై 1963 తేదీవరకు చెల్లించబడును. మార్పుదలకు దళుకుపరచిన ఇతర ఋణముల పైన వడ్డీ పాలుకు 4% వంతున 14 జూలై 1963 వరకున్నూ, 15 నుండి 21 జూలై 1963 కాలమునకు కొత్త ఋణములకు వర్తించవలసిన రేట్లు ప్రకారము వుండగలదు.

కొత్త ఋణములు 1961 ఇన్‌కంటాక్సు చట్ట ప్రకారము, పన్ను విధింపుకు లోపబడు వడ్డీ 22 జూలై 1963 నుండి చేరును. 4 పర్సెంటు 1969 ఋణముమీద 22 జూలై నుండి 7 నవంబరు 1963 తేదీవరకు రావలసిన వడ్డీ 8 నవంబరు 1963 తేదినను, అటుపిమ్మట ప్రతి అర్ధ సంవత్సరమునకు ఒకమారున్ను చెల్లించబడును. 4½ పర్సెంటు 1973 ఋణమునకు వడ్డీ ప్రతి ఆరు నెలలకు ఒక దఫా అనగా 22 జనవరి, 22 జూలై తేదీలనాడు చెల్లించబడును.

ఈ రెండు ఋణములకు చందాల వసూలు 22 జూలై 1963 న ప్రారంభించి 27 జూలై 1963 తేదీనగాని లేక అంతకు ముందుగాగాని నోటీసుతో నిమిత్తంలేక ముగింపబడును.

ఋణమునకు చందా దరఖాస్తులు అందుకొను ప్రదేశములు:—

(ఎ) బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, మద్రాసు, నాగపూరు, న్యూఢిల్లీలయందలి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసులు.

(బి) ప్రభుత్వ ఖజానా పని చేసే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క సబ్‌సిడియరీ బ్యాంకుల బ్రాంచీలు.

(సి) ఇండియాలో యితర ప్రాంతములలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలు.

పూర్తి వివరములకు పై ఆఫీసులు, వాని బ్రాంచీలలో దేనికైనా వ్రాసి తెలిసికోవలెను.

# గుంటూరు జిల్లా పరిషత్

## ప్రకటన

గుంటూరు జిల్లా పరిషత్ యాజమాన్యమున గల సెకండరీ పాఠశాలలలో ఆవనరమగు ఖాళీలను భర్తీ చేయుటకుగాను వివిధ వర్గముల క్రింద 1963 సంవత్సరములో 15-4-63 తేదీనాటికి దరఖాస్తులు కోరిన విషయము పాఠకులకు విదితమే.

ఈ క్రింద నిర్ణయించిన తేదీలలో వివిధ వర్గముల దరఖాస్తుదారులను ఇంటర్వ్యూ చేయుటకు నిర్ణయింప బడినది. దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూ కార్డులు పంపబడినవి.

| తేదీ | ఉద్యోగము |
|---|---|
| 6-7-1963 ఉదయం 8-00 నుండి 12-00 వర

## గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ ఆషాఢ శుద్ధ ద్వాదశి

1963 సం॥ జూలై 3 బుధవారం బు॥ ద్వాదశి రా. 11-50; విశాఖ ఉ. 7-3; వర్జ్యం ప. 11-28 ల 1-14 కు.

గు॥ త్రయోదశి జూలై 4 గురువారం గు॥ త్రయోదశి రా. 1-29; అనూరాధ ప. 9-33; వర్జ్యం ప. 3-39ల 5-23 కు.

ఆంధ్రపత్రిక

ఓరుల్‌యువి యొవరించిన
వరవర యుప్రియుమ: తన మనంబునకగు దా
సంపోర్నుటకు నవి సేయకునికి
జిదాయులనము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ ఆషాఢ
శుద్ధ ద్వాదశి
బుధవారం

## రైతులకు పరపతి

వ్యవసాయదారులకు పరపతి సౌకర్యాలు కల్పించడానికి ఒక సంస్థను - రీ ఫైనాన్స్ కార్పొరేషన్ పేర - నెలకొల్పడం ముదావహమైన విషయం. అంతకంటే ఇక్కడ హర్షించవలసిన విషయం ఏమిటంటే, ఈ కార్పొరేషన్‌లో రిజర్వు బ్యాంకు, షెడ్యూలు బ్యాంకులు, ఇతర పరపతి సంఘాలు వాటాదారులుగా వుండడం. ఈ సంస్థలతో పాటు జాతీయ జీవితబీమా వ్యవస్థనుకూడా ఈ కార్పొరేషన్‌లో వాటాదారుగా చేరిస్తే ఇంకా బాగుండేది. ఇప్పుడు ఈ సంస్థ పాలుకు 6 కోట్ల రూపాయల చొప్పున మాత్రమే భూమితనఖా బ్యాంకుల డిబెంచర్లు కొని రైతాంగానికి సహాయం చేస్తున్నది. ఇది అయినా ఈ మధ్యే జరిగిన ఏర్పాటు. నిజానికి ఈ సంస్థ రైతాంగానికి ఇంతకంటే ఎక్కువ సాయం చేయవలసి వున్నది.

ఏమైనా ఇప్పుడు ఇట్టిసంస్థను నెలకొల్పడమే ప్రధానమైన విషయం. ఇందుకు బహు కారణాలు వున్నాయి. దేశంలో రైతాంగం ఋణాలు లేకుండా అందీసడుపుగోలగిలిఇప్పటవ్వడే ఏర్పడడము. అందుచేత అవసరమైన అప్పులు వడ్డీ వ్యాపారుల దగ్గర ఇంకా ఇతరుల దగ్గర తీసుకోవడం అంటే రైతు తన సాళ్ళాన్నే గాక, సమస్త భవిష్యత్తును కూడా కుదవపెట్టవలసివస్తున్నది. అందువల్ల ఇట్లా వ్యక్తుల ద్వారా కాక సంస్థల ద్వారా రైతులకు అధికంగా అప్పు పుట్టేట్లు చేయడం ఎప్పుడూ మంచిపనే అవుతుంది. మన దేశంలో రైతుకు కావలసిన ఋణాలలో నాటికి 3 వంతులు కూడా సంస్థలవల్ల లభించడంలేదు. కారణం చేత కూడా ఇట్టి సంస్థను నెలకొల్పడంవల్ల గుడ్డిలో మెల్లగానైనా ఇప్పుడు వున్న అవ్యవస్థను కొంతవరకు బాగుపరచినట్లవుతుంది.

ఇప్పుడు ఈ సంస్థ ఎట్లా ఉన్నా అట్లా అప్పులు ఇచ్చేదిగా ఏర్పడడంలేదు. కొన్ని ప్రధాన వ్యవసాయక కార్యక్రమాలకు, అందుకు సంబంధించిన పరిశ్రమలకు మాత్రమే సహాయం చేస్తుంది. ఇట్లా చేయడంవల్ల ఇచ్చిన ఋణం అనవసరపు ఖర్చులకింద వ్యర్థం అయిపోగల అవకాశం లేకుండా పోయింది. ఇప్పుడు రైతులు అయినవరకు సంస్థలవద్ద అప్పులు పుచ్చుకుంటున్నారంటే, వాటిని ఎందుకోసం తీసుకుంటున్నారో అందుకే ఖర్చు అవుతున్నట్లు చెప్పే ఆస్కారంలేదు. అందువల్ల సేవారికి ఆ మొత్తాలు తిరిగి తీర్చడం కష్టం అవుతున్నది. అభివృద్ధి పనులకు, వస్తుఉత్పత్తికి కాని కార్యాలకు ఆ డబ్బు ఖర్చుపెట్టి దెబ్బతినడం జరుగుతున్నది. ఇప్పుడు ఈసంస్థతానుచేకూర్చే అప్పుల విషయంలో జాగ్రత్త వహించి ఇచ్చిన పని కోసమే డబ్బు ఖర్చుఅయ్యేట్లు ఖచ్చితంగా చూసుకోగల్గితే ఉభయతారకంగా పనిచేస్తుంది.

దేశంలో షెడ్యూలు బ్యాంకులు మొదలైనవి వున్నా ఇంతవరకు వీటివల్ల రైతుకు అంతగా ఉపయోగం లేకుండానే వుంది. ఈ బ్యాంకులు ధాన్యం వ్యాపారులకే గాని ఉత్పత్తిదార్లకు సహాయంచేసిన పుణ్యాన పోతున్న జాడ అంతగా కన్పించదు. రిజర్వు బ్యాంకు కూడా ఈ బ్యాంకులకే అనేకవిధాల సహాయం చేస్తున్నది; రైతులకు పరపతి పుట్టేపనులలో రిజర్వుబ్యాంకు కొన్ని ముఖ్యమైన బాధ్యతలను నిర్వహిస్తున్నప్పటికీ అందులో కొంత కృషి ఇట్లా దళారులకు సాయపడేందుకు కారణం అవుతున్నది. అందువల్ల ఇప్పుడు ఆ బ్యాంకులను కూడా ఈ కార్పొరేషన్‌లో చేర్చడంవల్ల రైతాంగానికి కొంతమేలు జరగడానికి అవకాశం ఏర్పడుతుంది. అయితే ఈ కార్పొరేషన్‌కు ఇప్పుడు వున్న పెట్టుబడితో రైతాంగానికి సంబంధించిన గురుతర కార్యభారాన్ని నిర్వహించడం సాధ్యమా అనే ప్రశ్న కూడా ఏర్పడుతువచ్చింది. కాని ఇదే ప్రారంభం కాబట్టి పోనుపోను ఈ సంస్థ బలపడి, రైతులకు కావలసిన ఋణాలలో పాలుకు 6 కోట్ల రూపాయల చొప్పున మాత్రమే భూమితనఖా బ్యాంకుల డిబెంచర్లు కొని రైతాంగానికి సహాయం చేస్తున్నది. ఇది అయినా ఈ మధ్యే జరిగిన ఏర్పాటు. నిజానికి ఈ సంస్థ రైతాంగానికి ఇంతకంటే ఎక్కువ సాయం చేయవలసి వున్నది.

ఏమైనా ఇప్పుడు ఇట్టిసంస్థను నెలకొల్పడమే ప్రధానమైన విషయం. ఇందుకు బహు కారణాలు వున్నాయి. దేశంలో రైతాంగం ఋణాలు లేకుండా అందీసడుపుగోలగిలిఇప్పటవ్వడే ఏర్పడడము. అందుచేత అవసరమైన అప్పులు వడ్డీ వ్యాపారుల దగ్గర ఇంకా ఇతరుల దగ్గర తీసుకోవడం అంటే రైతు తన సాళ్ళాన్నే గాక, సమస్త భవిష్యత్తును కూడా కుదవపెట్టవలసివస్తున్నది. అందువల్ల ఇట్లా వ్యక్తుల ద్వారా కాక సంస్థల ద్వారా రైతులకు అధికంగా అప్పు పుట్టేట్లు చేయడం ఎప్పుడూ మంచిపనే అవుతుంది. మన దేశంలో రైతుకు కావలసిన ఋణాలలో నాటికి 3 వంతులు కూడా సంస్థలవల్ల లభించడంలేదు. కారణం చేత కూడా ఇట్టి సంస్థను నెలకొల్పడంవల్ల గుడ్డిలో మెల్లగానైనా ఇప్పుడు వున్న అవ్యవస్థను కొంతవరకు బాగుపరచినట్లవుతుంది.

ఇప్పుడు ఈ సంస్థ ఎట్లా ఉన్నా అట్లా అప్పులు ఇచ్చేదిగా ఏర్పడడంలేదు. కొన్ని ప్రధాన వ్యవసాయక కార్యక్రమాలకు, అందుకు సంబంధించిన పరిశ్రమలకు మాత్రమే సహాయం చేస్తుంది. ఇట్లా చేయడంవల్ల ఇచ్చిన ఋణం అనవసరపు ఖర్చులకింద వ్యర్థం అయిపోగల అవకాశం లేకుండా పోయింది. ఇప్పుడు రైతులు అయినవరకు సంస్థలవద్ద అప్పులు పుచ్చుకుంటున్నారంటే, వాటిని ఎందుకోసం తీసుకుంటున్నారో అందుకే ఖర్చు అవుతున్నట్లు చెప్పే ఆస్కారంలేదు. అందువల్ల సేవారికి ఆ మొత్తాలు తిరిగి తీర్చడం కష్టం అవుతున్నది. అభివృద్ధి పనులకు, వస్తుఉత్పత్తికి కాని కార్యాలకు ఆ డబ్బు ఖర్చుపెట్టి దెబ్బతినడం జరుగుతున్నది. ఇప్పుడు ఈసంస్థతానుచేకూర్చే అప్పుల విషయంలో జాగ్రత్త వహించి ఇచ్చిన పని కోసమే డబ్బు ఖర్చుఅయ్యేట్లు ఖచ్చితంగా చూసుకోగల్గితే ఉభయతారకంగా పనిచేస్తుంది.

# ఐరోపా రక్షణకు అమెరికా పూచీ

## కెనెడి పునరుద్ఘాటన: శాంతిలో ప్రబల విశ్వాసంపై వివరణ

రోమ్, జూలై 2:

శాంతి విషయంలో అమెరికాకు ప్రబలమైన విశ్వాసం వున్నదని, జరిగిన పదిఏళ్ళలోను కమ్యూనిజం వ్యర్థమైనదని, కాలంగడిచి బ్రతుకుతున్నదని తేలిపోయిందని అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడి నేటిరాత్రి ఇక్కడ ఉద్ఘాటించారు.

ఇటలీ అధ్యక్షుడు శ్రీ అంతోనియో సెగ్నీ ఇచ్చిన విందులో మాట్లాడుతూ శ్రీ కెనెడి తాను వ్రాసుకువచ్చిన ప్రసంగాన్ని పదిలిపెట్టి పై ప్రకటన చేశారు.

శ్రీ కెనెడి ఈ సందర్భంలో ఇంకా ఇలా అన్నారు: "ఐరోపా రక్షణ విషయంలో అమెరికా పూచీ పడివుంది. ఆ పూచీని నేను ఇప్పుడు తిరిగి పునరుద్ఘాటిస్తున్నాను. ఇందుకు కారణాలు ఏమిటో నేను ఇదివరకే పేర్కొన్నాను. ఐరోపాలో ఏ దేశంమీద దండయాత్ర జరిగినా, అది ఇటలీమీద జరిగినా సరే, అమెరికామీద దండయాత్ర జరిగినట్లే మేము భావించి, చెయ్యవలసిన పనులన్నీ చేస్తాము. మీ శాంతికి, స్వాతంత్ర్యానికి భంగం వాటిల్లే పక్షంలో, మాకు వాటిల్లినట్లే ఎంచి, తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకుంటాము.

శ్రీ కెనెడి ఈ సందర్భంలో అమెరికాలోని జాతి సమస్యలను గూర్చి గూడా మాట్లాడారు. నీగ్రోలకు తమ దేశంలో జరుగుతున్న అన్యాయం ఘోరమైనదని, దాన్ని అంతం చెందించడానికి తాను కృతనిశ్చయుడనై వున్నానని ఆయన స్పష్టం చేశారు.

"అమెరికాలో ఇంకా అసమానత్వం ఉంది. దానిని రూపుమాపడం అవసరం" అని గూడా ఆయన చెప్పారు.

## రాష్ట్రపతిపై కమ్యూనిష్టుల విమర్శ

### జనసంఘంనాయకుని ఖండన

న్యూఢిల్లీ, జులై 1: రాష్ట్రపతి అమెరికా బ్రిటన్‌లలో చేసిన ప్రసంగాలనుగూర్చి కమ్యూనిష్టు పార్టీ చేసిన విమర్శను జనసంఘం నాయకుడు శ్రీ వాజపేయి ఖండించారు.

"అమెరికా భారతదేశాలమధ్య మంచిసంబంధాలు వుంటే, వాటిని ఎట్లా చెడగొట్టగలమా అనే ఈ కమ్యూనిష్టులు ఆలోచిస్తూవుంటారు. ఇందుకోసం వారు రాష్ట్రపతి పదవినిగూడ మన్నించడంలేదు" అన్నారు.

భారత్ కమ్యూనిష్టుపార్టీ ఈ ప్రకటన నల్లవారి అసంతృప్తిని వెల్లడి అవుతున్నదని, చైనావల్ల అరక్షితస్థితిలో భారతదేశం పడాలని వారు ఆశిస్తున్నారని. తటస్థవిధానం అడ్డుపెట్టుకొని వీరు ఈ ఎత్తు ఎత్తుతున్నారనిగూడా శ్రీ వాజపేయి నిరసించేశారు.

# కొన్ని ఏళ్లవరకు కొత్త పన్నులు వుండవు

## పట్టణాల్లో స్థలాలపై పన్ను కొత్తదిగాదని ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, జులై 1:

"పట్టణాల్లో ఖాళీస్థలాలపైన, ఆస్తులపైనా పన్ను వేస్తామంటే అది శాసనసభవారి ఎదుటవున్న దేతప్ప కొత్తది గాదు. ఇప్పటికిబాగా వేశాం. ఇక కొద్ది ఏండ్లవరకు కొత్త పన్నులు వుండవు" అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి పట్టణాలపైన కొత్తగాపన్ను వేస్తారా అన్న ప్రశ్నకుబదులుగా చెప్పారు.

మరి బస్సురేట్లు పెంచే సంగతిగూరి అడుగగా అది రోడ్డురవాణా కార్పొరేషన్‌వారు చేస్తున్నారన్నారు. నగరాల్లో పౌరకార్యాలు పెంచకుండా కనీస ఛార్జీని అణాలనుంచి 10 పైసలు చేసుదామని, ఇతరముగా రేట్లు పెంచదాన్ని ప్రజలు ప్రతిఘటిస్తున్నారు. అనగా 'అది చూడాల' అన్నారు. దని సంగతి కార్పొరేషన్‌వారు ఆలోచిస్తారన్నారు.

## ఎన్నికోద్యోగుల నిర్ణయం పద్ధతి

### ఆరోపణలకు జాదవ్ సమాధానం

హైదరాబాదు, జూలై 1: "ఏకాభిప్రాయంలో కాంగ్రెస్ కార్యవర్గాలు ఇచ్చిన మూడుపేర్లలో పేర్లు అంగీకరించమని కాంగ్రెస్ ఎన్నికోద్యోగి అన్నారు. కడప విషయంలో జిల్లాకాంగ్రెస్ ఇచ్చింది మూడు పేర్లుగాని ఒక్కపేరు గాదు. కరీంనగర్ విషయంలోనే ఒకపేరు వచ్చింది. దాన్ని విరమించారు" అని అధికారప్రతినిధి ఒకరు శ్రీజాదవ్ ప్రకటించిన పేర్లపై వ్యాఖ్యానిస్తూ చెప్పారు.

"శ్రీ జాదవ్ ఏవో చెప్పినట్లు చేస్తున్నారని సాంకేతికంగా ప్రకారం వస్తేచదువం లేదని చెప్పడానికి ఈ తార్కాణము చాలు" అని ఆ ప్రతినిధి అన్నారు.

శ్రీ జాదవ్‌ను ఈ విషయమై విచారించగా ఇలా అన్నారు. "నేను ఢిల్లీవెళ్లి కార్యకర్తల సభలో ఉండి విన్నవించగా ఒక గంట తరువాత వెళ్లి ఒకటే పేరు ఇవారు. కడప ఏదో కరీంనగర్ ఏదో నాకులేదు. నేను అన్నిపరిస్థితులు ఆలోచించే ఉన్న పరిస్థితులలో చేయలేగిండి చేశాను. ఈ విషయమై రభస అవసరం. సహకారము చేయదలచుకున్నవారు ఏమైనా అనవచ్చు. కాని నేను అందరి సహకారాన్ని అర్థిస్తున్నాను. అని సమాధానమిచ్చారు.

## జాంజిబారు సుల్తానుమృతి

జాంజిబార్, జులై 1: విన్సటన్ లండన్ శస్త్రవైద్యులకు రెండుమాళ్లను తీసివేసి శస్త్రచికిత్సచేసిన తదనంతరం జాంజిబార్ సుల్తాను నేడు మరణించారు. వారి వయస్సు 53 సం॥ల్లు.

## ఎర్రగూడా పిచ్చి ఆస్పత్రిలో కలరా

హైదరాబాద్, జూలై 2: కడుపు, ప్రేగుల ఉబ్బరం వ్యాధి ఫలితముగా నిన్నటి వరకు ఎర్రగూడాలోని మానసిక వ్యాధుల ఆస్పత్రిలో 8 మంది చనిపోయారు. జూన్ 23 న ఈ వ్యాధి ప్రారంభమై నప్పటినుండి నిన్నటివరకు 31 మందికి ఈ వ్యాధి సోకింది.

ఈ చావులగూర్చి దర్యాప్తుచేయడానికి వైద్యసేవం డిప్యూటీ డైరెక్టరు డాక్టరు సి. ఎన్. రామచంద్రరావు అధ్యక్షతను ఆయిదుగురు ప్రముఖ వైద్యులతో ఒక సంఘం నియమించబడింది.

డాక్టర్ బి. ప్రహ్లాద్, డాక్టర్ కె. వి. సుబ్బారావు, డా॥ రామచంద్రన్, డా॥ వీరకాంత జాధవ్ ఈ సంఘంలో సభ్యులుగా వున్నారు.

# చైనాముప్కరులచేభారత యుద్ధఖైదీల చిత్రవధ

## పెకింగ్ ప్రచారంలోని బండారం బయటపడ్డవైనం: తిరిగివచ్చినజవాన్లకథనం

న్యూఢిల్లీ, జులై 1: గత సంవత్సరం చైనా మహా కిరాతకంగా జరిపిన దండయాత్ర అనంతరం, అయిపూ ఆనవాలూ లేకుండా పోయిన దాదాపు 800 మంది భారత సైనికుల ఆచూకీ యింత వరకు తెలియనేలేదని రక్షణ శాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ వెల్లడించారు.

తమకు అనుకూలంగా తిప్పకోటానికేసిన యత్నాలను ప్రతిఘటించిన ఆ భారత ఖైదీలను చైనీయులు బహుదుర్మార్గంగా చిత్రవధ చేసివుంటారని యిక్కడ భావించబడుతున్నది.

క్రిందటి సంవత్సరం దండయాత్ర ఫలితంగా పట్టుబడినగాని, లేదా మరో విధంగా గల్లంతైగాని ఉన్నట్లు లేలిన దాదాపు ఆయిదువేలమంది భారత సైనికుల్లను, 39:2 మంది సజీవులుగా తిప్పి పంపివేయబడ్డారు. ఇంకా 26 గురి శవాలను గేదా చితాభస్మాన్ని చైనీయులు, అప్పగించి ఉన్నారు.

ఆ తరువాత చాలా శవాలు కనుపించాయి అయినా యింకా 800 మంది మనుష్యుల లెక్కతేలవలసి ఉన్నారు.

శవాలు, చితాభస్మము అప్పగించబడిన ఆ 26 గురిలో కొందరైనా, చైనీయుల బోధనను నిబ్బరంగా ప్రతిఘటించి, తత్ఫలితంగా దారుణ హత్యాకాండకు గురయినారంట, యీ తిప్పిపంపివేయబడినభారత ఖైదీలు గుచ్చి గుచ్చి అడిగినమీదట వెల్లడిచేసినట్లు యీ ప్రతినిధి చెప్పారు.

చైనీయులు, గత నవంబర్ 21, 22 నుంచి సడుగుగా యుద్ధవిరమణ ప్రకటించిన వర్తమానాలు అనేకమార్లు వచ్చినవి. సైనికులను చిత్రవధచేసిన పెక్కు దృష్టాంతాలు, యీ పృచ్ఛచేసిన మీదట యిప్పుడు బయటపడ్డాయి. అనేకమంది జవాన్లు యీ మారణతంత్రాల్లో చిక్కి వధింపబడ్డట్లు తెలుస్తున్నది శత్రువులు అధికసంఖ్యలో వచ్చి సైనికుడ్డప్పుడు మన జవాన్లు లొంగిపోయినదానికి మూలనగా చేతులెత్తిగా చైనా ముష్కరులు, వారిని అరెంటు నిస్సహాయ స్థితిలో అతి పాశవికంగా కాల్చి చంపివేసిన సంఘటనలుగూడా తెలియవచ్చాయి ఈ విధమైన కిరాతక కృత్యాలు నీఫా మను లడక్‌లను గూడా సంఘటిల్లాయి.

ఒకరు తెలిపిన సంఘటనను రక్షణశాఖ ప్రతినిధి యీవిధంగా వివరించారు. లడక్‌లో ఒక భారత సైనికుడు గాయపడి పడిపోయాడు. చైనా సైనికులు అతనిపై పెట్రోలు కుమ్మరించి నిప్పు ముట్టించారు. ఇది గమనించిన ఆ సైనికుని మిత్రులు గబగబా పరుగెత్తి మంటలార్చి అతనిని బ్రతికించారు.

మరణించిన గాయపడిన సైనికులు నుంచి చేతికడియాలూ లంకెలూ డబ్బు, దస్కము దోచుకోబడియిరు సంఘటనలకు అంతేలేదు.

ఒకసారి గాయాలతగిలి పడిపోయిన ఒక భారతీయ సైనికుడు తన చేతికడియాలాన్ని ఊడ బెరుకుతున్నందుకు అతడ్డు చెప్పగా చైనీయులు అతనిని అక్కడి కక్కడే కాల్చివేసి ఆ చేతికడియాలాన్ని గుంజుకు పోయారు.

చైనీయులు, యుద్ధరంగంలో పడిపోయిన తమ స్వంత సైనికులను గూడా వదలక నిర్దాక్షిణ్యంగా పిడిచిపెట్టి పోయిన ఉదంతాన్ని మనదేశానికి తిరిగి వస్తున్న జవాన్లు తెలియజేశారు. అట్లా పడిపోయిన చైనా సైనికులు కడుపు మొక్కుకోలేక చలికి నీలిగి పోయారు తగినన్ని వైద్యసదుపాయాలు లేకపోవడంగా చైనీయులు గాయపడిన తమవారిని శిబిరానికి తీసుకవెళ్లి యే బదులు బహు క్రూరంగా చంపివేసిన ఘోరదృశ్యాలు గూడ మనివారి కంటపడ్డాయి" అని రక్షణశాఖ ప్రతినిధి తెలియజేశారు.

"యుద్ధఖైదీలకు సంబంధించిన జినీవా ఒడంబడికమీద సంతకంచేసిన చైనా, యీ భారత ఖైదీల విడుదలను, "శాంతియుత పరిష్కారానికి తగుపరిస్థితులు కల్పించేదుకు తాము జరుపుతున్న మరో బ్రహ్మాండమైన కసరత్తు" 'గొప్ప చెప్పుకుంటూ' వచ్చారు.

జినీవా ఒడంబడికప్రకారం దౌర్జన్యచర్యలు నిలిచిపోవడంతోనే యుద్ధఖైదీలను విడుదల చేసి స్వదేశానికి పంపివేయవలసివుండగా, చైనీయులు, యుద్ధవిరమణ ప్రకటించిన యిదు మాసాలకు మన ఖైదీలను పంపివేయటం ప్రారంభించారు.

మన సైనికుల మనస్సును తిప్పివేయుటకోసమే చైనీయులు వారిని కావాలనే యీ దకాలం అట్టేపెట్టుకున్నారు. కాని వారి ప్రయత్నాలు విఫలమైనాయి. అయినా తాము మనవారిని ఎంతో దయాదాక్షిణ్యాలతో చూచినట్లు ప్రచారం చేసుకుంటున్నారు" అని యీ రక్షణశాఖ ప్రతినిధి చెప్పారు.

## ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన

# బాలియోల్ కళాశాల

అనేకమంది భారతీయులను, ఆంగ్లేయులను ఐ. సి. ఎస్. పదవులకు తయారు చేసిన ప్రముఖ సంస్థ.

శతాబ్దాలలో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన బాలియోల్ కళాశాల 700 వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నది.

బాలియోల్‌కు చెందిన జాన్ అవే ధనికుని వితరణతో 1263 లో ఈ కళాశాల పేద విద్యార్థుల నిమిత్తం స్థాపించబడింది. ఒక పాప పరిహారార్థం జాన్ కళాశాల స్థాపనకు డబ్బు నిచ్చారు.

బాలియోల్ కళాశాలకు గర్వకారణమైన ఈ శుభసమయంలో కళాశాలతోపాటు పెక్కుమంది భారతీయులు కూడా ఆ సంతోషంలో పాలు పంచుకుంటారు. ఎందుకంటే ఈ కళాశాలకు భారత ఉపఖండంతో ప్రత్యేక, సన్నిహిత సంబంధాలున్నాయి. భారతీయ వ్యవహారాల్లో ప్రసిద్ధులైన పెక్కుమంది ఇచట చదువుకుని వెళ్లారు. ఆక్స్‌ఫర్డ్ కళాశాల దేనిలోనైనా నేడు విదేశీ విద్యార్థులు కానవస్తారు—క్రిందటేడు ఒక్క విశ్వవిద్యాలయంలోనే సుమారు 70 మంది భారతీయ విద్యార్థులున్నారు. అయినప్పటికీ బాలియోల్ కళాశాలతో భారతీయులకున్న సంబంధం దృఢమైనది, ఆక్స్‌ఫర్డ్ చరిత్రలోకెల్లా పాతది. బాలియోల్ కళాశాలకు భారతీయులకు గత శతాబ్దంలో సంబంధాలు ఏర్పడ్డాయి. అందుకు 1870 మంది 1893 వరకు కళాశాలకు నిర్వహించిన శ్రీ బెంజమిన్ జోవెట్ కృషి ముఖ్యకారణం. ఆక్స్‌ఫర్డ్‌కు చెందిన ప్రముఖ వ్యక్తుల్లో ఒకరుగా వారి పేరు కలకాలం గుర్తుంచుకుంటారు. వారి నిర్వహణలో బాలియోల్ ఎంతో ప్రతిష్ఠను తెచ్చుకున్నది. ఇప్పటివరకు ఆ ప్రతిష్ఠ అలా నిలబడి ఉన్నది.

కళాశాల, భారతీయుల మధ్య సంబంధం రెండు విధాలుగా పెంపొందింది. జోవెట్ యిచ్చిన ప్రోత్సాహంతో భారతీయులు స్వయంగా అక్కడ చదువుకోవటానికి వెళ్లేవారు.

కాని అంతకన్నా ముఖ్యమైన విషయం జోవెట్ ఐ. సి. ఎస్. పట్ల ఆసక్తిని చూపి

రచన: శ్రీ టోయిన్ మాసన్

1870 ప్రాంతంలో ఐ. సి. ఎస్. బాలియోల్ కళాశాలకు సంబంధం కలిగించారు.

ఐ. సి. ఎస్. కు వెళ్లే అభ్యర్థులు 17—19 ఏళ్ల వయస్సులో ఒక విశ్వవిద్యాలయానికి స్వయంగా హాజరై రెండేళ్ల 'ప్రిబేషన్' కాలాన్ని పూర్తిచేయాలని 1874—75 లో నిర్ణయించారు. శిక్షణా పద్ధతులపై జరిగే చర్చలలో జోవెట్‌కు సన్నిహిత సంబంధం ఉండేది. (ఆ సమయంలో సివిల్ సర్వీసు సంఘానికి బాలియోల్ కళాశాల మాజీ పభ్యుడు, శ్రీ థియోడర్ వార్లండ్ కార్యదర్శిగా ఉన్నారు.) జోవెట్ తన కళాశాలకు విద్యార్థులను ఆకర్షించడానికి చర్యలు తీసుకున్నారు. ఈ ప్రయత్నంలో వారికి కళాశాల పాలకవర్గం యావత్తు సహకరించింది.

ఉర్దూ, భారత న్యాయశాస్త్రం, చరిత్రల్లో విశ్వవిద్యాలయం రీడర్లను ఏర్పాటు చేసియున్నది. 1878 లో బాలియోల్ కళాశాలలో ప్రాచ్యభాషలను బోధించే అధ్యాపకుణ్ణి నియమించారు.

1879 నుండి ఐ. సి. ఎస్. అభ్యర్థుల్లో సగానికి పైగా తమ రెండేళ్ల ప్రిబేషన్ వ్యవధిని బాలియోల్‌లో పూర్తి చేసేవారు. తర్వాత ఈ విధానంలో కొన్ని మార్పులు జరిగినప్పటికీ కళాశాలతో సంబంధం కొనసాగుతూనే వచ్చింది. 1878, 1914 సంవత్సరాల మధ్య ఈ కళాశాల ద్వారా ఐ. సి. ఎస్ కు వెళ్లినవారు బ్రిటిష్‌వారు, భారతీయులు చేరి 200 మందికి పైగా ఉన్నారు.

తొలి రోజుల్లో బాలియోల్ భారతీయుల్లో ఐ. సి. ఎస్. కోసం వచ్చినవారెవరో, వ్యక్తిగత చదువుకోసం వచ్చినవారెవరో ఇప్పుడు కనుక్కోవడం కష్టం. కాని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం రిజిస్టరు తాలూకు కాగితాలను పరిశోధిస్తే ఈ కళాశాలలో చదువుకున్న మొదటి భారతీయుడు పండిట్ శ్యామాజీ కృష్ణవర్మ అని తేలింది. వారు 1882 లో బి. ఏ. డిగ్రీ తీసుకున్నారు. ఆ రోజుల్లో బి. ఏ. డిగ్రీ తీసుకోవాలంటే కనీసం 12 టరమ్‌లైనా కళాశాలలో చదవాలి కాబట్టి వారు ఆక్‌ఫర్డుకు 1878 కన్నా అవశ్యంగా వచ్చివుండరు.

1884 నాటికి కళాశాలలో నలుగురు భారతీయ విద్యార్థులున్నారు. 1901 లో తొలిసారిగా బాలియోల్‌లో చదివిన భారతీయుడు పౌర న్యాయశాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీని తీసుకున్నాడు. అతని పేరు షాదీలాల్. వారు తర్వాత లాహోరులో ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు.

భారతదేశానికి సంబంధించిన మరొక ముఖ్య పరిణామం ఏమంటే ఆక్‌ఫర్డ్‌లో ఒక భారత సంస్థ ఏర్పాటు కావటం. దీనిని ప్రాచ్యభాషా కేంద్రంగా ముఖ్యంగా భారతీయ భాషా కేంద్రంగా, ఐ. సి. ఎస్. ప్రొబేషనర్ల చదువులకు కూడలి కేంద్రంగా ఏర్పాటు చేశారు. ప్రారంభంలో ఈ సంస్థ ఏర్పాటు పథకానికి చేయూత నిచ్చింది సంస్కృత ప్రొఫెసరు, సర్. ఎం. మానియర్ విలియమ్స్. తర్వాత 1880 లో విశ్వవిద్యాలయం దీనిని స్వీకరించింది.

ఈ సంస్థను ఏర్పాటుచేసే విషయంలో జోవెట్ అత్యంతాసక్తిని చూపారు. వారు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులుగా ఉన్నప్పుడు 1883 లో ఈ సంస్థకు శంకుస్థాపన జరిగింది. ఇప్పుడి సంస్థ గ్రంథాలయం తప్ప మిగతా కార్యకలాపాన్నీ రెండేళ్ల ప్రిబేషన్ ప్రారంభించిన ప్రాచ్యభాషా సంస్థలో నడుస్తున్నాయి. విశ్వవిద్యాలయం కార్యాలయాలున్న పాత భవనం ఇప్పటికీ బాలియోల్‌కు దగ్గరలో బ్రాడ్ వీధి కొసన ఉన్నది.

భారతీయ సంస్థ గ్రంథాలయం ఆక్స్‌ఫర్డ్‌లోని బోడ్లియన్ గ్రంథాలయంలోని ప్రత్యేక విభాగంగా ఉన్నది. భారత కారాలయ గ్రంథాలయం లండన్‌లో ఉన్నది. ఈ రెండు గ్రంథాలయాల్లో భారతదేశానికి సంబంధించిన ప్రపంచంలోకెల్లా అతి ముఖ్యమైన గ్రంథాలు ఉన్నాయి.

జోవెట్‌కు భారతదేశంపట్ల కల ఆసక్తి వారు వ్రాసిన లేఖల్లో కూడా వ్యక్తమవుతుంది. అప్పటి వైస్రాయ్, లార్డ్‌డఫ్రిన్ మార్క్విస్‌కు వారు 1888 లో ఒక లేఖ వ్రాశారు. ఈ వైస్రాయ్ బాలియోల్ నుండి వెళ్లినవారే. జోవెట్ తమ లేఖలో ఇంగ్లీషువానికి లభించే పదవుల్లో అన్నింటికన్నా పెద్ద పదవి, వైస్రాయ్ పదవి, అని బ్రిటిష్ ప్రభుత్వము తాలూకు మరే శాఖలో కన్నా భారత్‌కు ఉన్నతమైన శాశ్వతమైన మేలును చేసే అవకాశం వారి కున్నదని వ్రాశారు.

ఉభయదేశాల సంబంధాల గూర్చి వారు గర్వపడటానికి తగినంత కారణం ఉన్నది. బాలియోల్‌కు అందులో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాత్ర ఉన్నది. వారి తర్వాత వచ్చిన నిర్వాహకులు కూడా జోవెట్ భార పట్ల చూపిన ఆసక్తిని నిలబెట్టారు. బాలియోల్ విద్య నభ్యసించినవారు, భారత ఉపఖండంతో సంబంధంకల ప్రముఖులు అనేకు లున్నారు.

ఉదాహరణకు: 1888 నుండి 1905 వరకు కం 17 ఏళ్ల వ్యవధిలో ముగ్గురు బాలియోల్ మాజీ విద్యార్థులు భారతదేశంలో వరుసగా వైస్రాయ్ పదవుల నలంకరించారు. వారు పైన పేర్కొన్న లాన్స్‌డౌన్ మార్క్విస్, రెండవ ఎల్జిన్ ప్రభువు, కెడ్లిస్టన్ బేరన్ కర్జన్.

భారత పౌర శాఖోద్యోగులలో ప్రముఖులు సర్ ఛార్లెస్ లయాల్, ఛార్లెస్ సెడాన్, సర్ స్పెన్సర్ హార్‌కోర్టు బట్లర్, సర్ పాట్రిక్ కాడెల్, సర్ ఛార్లెస్ 1894లో అస్సాం చీఫ్ కమిషనరుగా 1895—98 లో కేంద్ర రాష్ట్రాల చీఫ్ కమిషనరుగా పని చేశారు. ఛార్లెస్ సెడాన్ 1910—12లో బరోడా సంస్థానానికి దివానుగా, తర్వాత ఆక్స్‌ఫర్డ్‌లో వర్షియా, మరాఠీ భాషల ఆచార్యునిగా పనిచేశారు. సర్ స్పెన్సర్ 1921 లో సంయుక్త రాష్ట్రాల గవర్నరుగా తర్వాత బర్మా గవర్నరుగా పనిచేశారు. శ్రీ పాట్రిక్ వేర్వేరు సమయాల్లో కతియవార్‌లోని జునాగఢ్, సంగ్లీ రాష్ట్రాల నలభై సంవత్సరాల అధ్యక్షునిగా, రాజకోట దివానుగా పనిచేశారు.

ఐ. సి. ఎస్ తో సంబంధంకల వ్యక్తి, బాలియోల్‌లో చదువుకున్నవారిలో ఇప్పటికీ నజీవంగా ఉన్న వృద్ధుడు సర్ స్టూవర్డ్ మిట్ ఫోర్డ్ ప్రొఫెసర్. వారి కిప్పుడు 100 వ సంవత్సరం నడుస్తున్నది. 1883—84 లో వారి కళాశాలలో చదువుకున్నారు. వారు మైసూరులో కొన్నాళ్లు, కాశ్మీరులో కొన్నాళ్లు పనిచేసారు. ఇప్పుడు హైదరాబాదులో ఉంటున్నారు.

బాలియోల్‌లో విద్యాభ్యాసం చేసిన ప్రముఖ భారతీయుల్లో 1922—26 లో మైసూరు ప్రధానిగా పనిచేసిన సర్ మిర్జా ఇస్మాయిల్, రాజకుమార్ దెవర్జీ కూడా ఉన్నారు. వారు తర్వాత జమ్మూ, కాశ్మీరు రాష్ట్రానికి రాజకీయ వ్యవహారాల మంత్రిగా పనిచేశారు. జాన్ మత్తాయ్ 1948—50 లో భారత ఆర్

ఆంధ్ర విశ్వవిద్యాలయం:

# ప్రభుత్వంచే విచారణ సంఘం ఉపసంహారం

## ఫిర్యాదుల పరిశీలనకు సిండికేట్ ఆమోదం: ముఖ్యమంత్రి ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 1: "ఆంధ్ర విశ్వవిద్యాలయ వ్యవహారాలను విచారించడం నిమిత్తం వేసిన అధికార ఉపసంఘాన్ని మేము ఉపసంహరించుకున్నాము. సిండికేట్ వారినే ఒకసంఘాన్ని నియమించుకొని, వచ్చిన ఫిర్యాదులను విచారించమన్నాము" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవ్వాళ్ల పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

ముఖ్యమంత్రి ఇంకా ఇట్లా అన్నారు: "తమకువున్న అధికారాన్ని మేము ఎందుకు తీసుకోవాలి, విశ్వవిద్యాలయ స్వాతంత్ర్యాన్ని మన్నించాలని సిండికేటువారు అన్నారు. ఉద్యోగాలనుగురించి, కాంట్రాక్టర్లను గురించి, మాకు పిర్యాదులు వచ్చాయి. వాటి యదార్థాన్ని తెలుసుకోడానికే మేము ఒక అధికార సంఘాన్ని వేశాము కమిషన్ నేయడానికి ప్రభుత్వానికి అధికారమువున్నది, విశ్వవిద్యాలయ వ్యవహారాలు తప్పుడుదారిన పోతుంటే, ప్రభుత్వం చూస్తూ ఊరుకోలేదుగదా? అనలు వచ్చిన ఫిర్యాదులలో ఎంత సత్యంవున్నదో తెలుసుకోడానికే మేము అధికారసంఘాన్ని వేశాము. అయితే ఆ యథార్థాన్ని సిండికేట్‌వారు తెలుసుకుంటామంటే, అక్షేపణలేదు. వాస్తవస్థితి తెల్లడిగావడం, పరిస్థితులు సక్రమంగా నడవడం–ఇవే ప్రభుత్వానికి కావలసింది ప్రభుత్వం ఉద్దేశం ఇదే."

## నదీ జలాల సమస్య

### 1951 ఒప్పందాన్ని వదిలేది లేదు

ప్రస్తుతపు ఏర్పాట్లు తాత్కాలికం: ముఖ్యమంత్రి

హైదరాబాద్, జూలై 1: కృష్ణా గోదావరి నదీజలాల విషయంలో తాము 1951 ఒప్పందాన్ని వదలిపెట్టలేదనీ ఈ మధ్య జరిగిన ఏర్పాటు ప్రస్తుతానికే నని ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ఇవ్వాళ అన్నారు.

పత్రికా ప్రతినిధులతో గోష్ఠి జరుపుతూ ముఖ్యమంత్రి ఈ విషయమై ఇట్లా చెప్పారు: 1951 ఒప్పందాన్ని మేము వొదిలిపెట్టలేదు. ఇప్పుడు జరిగింది తాత్కాలికమైన ఒప్పందమే. ఇదొక 15 వింట్లపాటు వుంటే 25 ఏళ్ళు అయిపోతాయిగదా అని కేంద్రమంత్రి అనుకొన్నారు.

మరి యీ తాత్కాలిక వొప్పందాన్ని కూడా మార్చించటానికి మైసూరు మహారాష్ట్రులు ప్రయత్నిస్తున్నవనీ, కేంద్ర ప్రభుత్వం అందుకు పూనుకొంటుందనీ వచ్చే వార్తలను గురించి మీమంటారు అని అడగగా ముఖ్యమంత్రి ఇట్లా అన్నారు: మైసూరు దీనిముంది గాని, పాపం, మహారాష్ట్రివారే ప్రయత్నిస్తున్నారు. తమకు హెచ్చు నీటా కావాలంటున్నారు. వాళ్ళకు విద్యుచ్ఛక్తి వాలా అవసరం. తమకు కేటాయించిన నీటిని సాగుకు వాడుకొన్నా విద్యుదుత్పత్తికి వినియోగించుకున్నా లేదా అరేబియా సముద్రంలో పోనిస్తే తమ ఇష్టమని వారి వాదం. అట్లా వ్యర్థంగా పోనివ్వరాదని మనతో అనేవారు కూడా అన్నారుగదా?

## [illegible]గ్రెస్‌కు మరి [illegible] అపజయాలు

### సిద్ధిస్తేనే పరిపాలన శుద్ధి పొందుతుందని లోహియా

కలకత్తా, జూన్ 30: పార్లమెంటులో పోషలిస్టు పక్షపు డాక్టర్ రామమనోహర్ లోహియా వేడెక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ఫరూకాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని తాను వోడించడం సముద్రంలో పిటిబొట్టువంటిదనీ, మరికొన్ని ఆలజారలుకూడా కలిస్తేతప్ప పరిపాలనలోని మౌలిక్యం కొట్టుకుపోదని అన్నారు.

ఆయన ఇంకా యిలా పేర్కొన్నారు: "కాంగ్రెస్ లంచగొండితనాన్ని అరికట్టలేక పోయింది. ప్రభుత్వ వ్యవహారాలలో అవినీతి స్వైర విహారం చేస్తున్నది.

గత అనేక సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో పేదవారు మరింత పేదలైనారు. భాగ్యవంతులభాగ్యం తెగ పెరిగింది. పెద్దపెద్ద వ్యాపారమంతా కాంగ్రెస్‌వారి చేతుల్లోవుంది. ఉత్పత్తిరంటే వాటి ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రభుత్వంవారు ప్రజలకు నాసి గోధుమను, నాసిరియ్యం సప్లయి చేస్తున్నది.

పార్లమెంటులో, బైట నామమాత్రపు శక్తులన్నీ ఏకమై ఎన్నికలలో కాంగ్రెస్‌కు షాక్ తగిలిస్తేనే పరిస్థితి బాగుపడుతుంది."

## జార్జ్ మైదానంలో పోరాటం

వియంతియేన్, జూలై 1: జార్జ్‌మైదానంలో తటస్థవర్గ సేనకూ, పాథెట్ లావోవర్గ సైన్యానికీ గతరాత్రికూడా పోరాటం జరిగినట్లు వార్తలు వచ్చాయి. ఈ పోరాటంలో భారీతుపాక్కులూ, ఆటోమేటిక్ ఆయుధాలూ కూడా వాడబడినాయట. నిమిషానికి ఒక వరస చొప్పున కాల్పులు జరిగినట్లు కూడా తెలిసింది.

ఇదంతా లాలస్ విషయంలో జరిపిన మహాసభ సభాధ్యక్షుడైన బ్రిటన్ రష్యాల రాయబారులు పాథెట్‌లావో ప్రధాన పట్నమైన లంగ్‌ఖోలో వుండగానే జరగటం గమనార్హం. పాథెట్‌లావోవర్గం బహ్రాంపైనే వారు అక్కడికి వెళ్ళారు.

## రాష్ట్రపతికి రష్యా ఆహ్వానం

న్యూఢిల్లీ, జూలై 1: రష్యాలో పర్యటించవలసిందిగా సోవియట్ అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నెవ్ రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌కు ఆహ్వానం పంపించారు. రాష్ట్రపతి ఆ ఆహ్వానాన్ని అంగీకరించారు. తర్వాత కార్యక్రమం ముందుముందు నిర్ణయించబడుతుంది.

హైదరాబాదులో హౌసింగ్‌బోర్డు కట్టించిన మెహిదీపట్నం కాలనీకి ఇటీవల ప్రారంభోత్సవం, అదుబయులు రంగస్థలానికి శంకుస్థాపన జరిగాయి; ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు; గవర్నర్ శ్రీ నగేశ్ ఉత్సవాలు జరిపారు. ఎడమనుంచి కుడికి: 1. కె. అచ్యుతరెడ్డి (హౌసింగుబోర్డు మెంబరు) 2. సంజీవరెడ్డి 3. ముప్పన రామారావు (బోర్డులో మరొక సభ్యుడు) 4. అయోధ్యాపురం రాఘవరెడ్డి (బోర్డు చైర్మన్) 5. శ్రీనగేశ్ (గవర్నర్).

## ఉపాధ్యాయులకు బస్సు కన్సెషన్లు

### ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాదు, జూలై 1: ప్రభుత్వోద్యోగులకు ఇచ్చిన బస్సు కన్సెషన్లు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కూడా ఇవ్వాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం, సికింద్రాబాదు శాఖ ప్రభుత్వాన్ని కోరింది. నిర్బంధ ప్రాథమికవిద్య దృష్ట్యా హైదరాబాదులో వుండే ఉపాధ్యాయులలో నగరంలోకి బస్సు ఛార్జీల హెచ్చింపువల్ల వారా దెబ్బతగులుతుందని యూనియన్ పేర్కొన్నది. శ్రీవి.టి. పూర్ణాషాఢ అధ్యక్షత వహించారు.

జూలై రెండవ వారంలో 8 రోజులపాటు ఇంగ్లీషుబోధనాభివృద్ధిగురించి ఉపాధ్యాయులకు శిక్షణనివ్వాలని విజ్ఞప్తిచేసింది. దానికి ముందు మొదటివారంలో ఒక సదస్సు జరుగుతుంది. ఇంగ్లీషు మీడియం గురించి చర్చిస్తారు.

## రష్యన్ మద్దతుతో సింకియాంగ్‌లో విప్లవం

### 60 వేలమంది ముస్లింలు రష్యాకు పరారి: సైన్యంచే మిగిలినవారి చిత్రవధ

రోమ్, జూలై 1: కమ్యూనిస్టుచైనా సింకియాంగ్ రాష్ట్రంలో తిరిగి తిరుగుబాటు ప్రారంభమైందని, రష్యా ఈ తిరుగుబాటును బలపరుస్తున్న వస్తున్న వార్తలను ఇటలీ పత్రికలు ధృవపరుస్తున్నాయి.

1962లో కూడా ఇటువంటి తిరుగుబాట్లు ఆ రాష్ట్రంలో జరిగాయి. వాటిల్లో రాష్ట్రంలో నివసిస్తున్న కాజక్ యూఘుర్ తెగల తాలూకు అల్ప సంఖ్యాకులు పాల్గొన్నారు.

వీరికి రష్యా సహాయం చేయడంవల్ల ఈ చిల్లర తిరుగుబాట్లు ఇప్పుడు పెద్దవత్తు విస్తవంగా మారినట్లు, ఇప్పటికీ అప్పుడే 60వేల మందిసింకియాంగ్ ముస్లింలు ఈ నడుమ కొన్నివారాలలో రష్యాకు పరారీ అయి, అక్కడ ఆశ్రయం పొందుతున్నట్లు, గూడా తెలుస్తున్నది.

ఇట్లా రష్యాకు పారిపోకుండా ఉన్న ముస్లింలను చైనా జైళ్లలో పెట్టడమో లేక సైన్యాలను పెట్టి చంపించడమో చేసిందని గూడా ఇప్పుడు వస్తున్న వార్తల వల్ల తెలుస్తున్నది.

గత సంవత్సరం జూలైలో సింకియాంగ్‌లో అల్లర్లు ప్రారంభమైనాయి. రాష్ట్రంలో పండే ఆహార ధాన్యాలను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేయడంవల్ల కరువు ఏర్పడి, ఈ రాష్ట్రంలో పట్టణాలలో తిరుగుబాట్లు మొదలైనాయి.

సింకియాంగ్ రాజధాని "ఉరుంగి"లో గూడా తిరుగుబాట్లు జరిగాయి.

ఈ అల్లర్లను అణచడానికి చైనా ప్రభుత్వానికి రెండుమూడు నెలలు అప్పుడు పట్టింది. అయితే ప్రజల కోర్కెలను కొంతవరకు మన్నించక తప్పలేదు. జనానికి ఎక్కువ రేషన్‌లు మంజూరు చేయబడినాయి.

కాని అంతటితో అది సరిపోలేదు. తిరిగి ఆ నవంబరులో మళ్లీ అల్లర్లు, తిరుగుబాట్లు ప్రారంభమైనాయి. దీనినిబట్టి సింకియాంగ్‌లో చైనావిధానం విఫలమైనట్లు విదితం అవుతున్నది.

ఇప్పుడు సాగుతూన్న కొత్త తిరుగుబాటుకు రష్యా మద్దతు ఇస్తున్నటే పూర్వం గూడామద్దతుఇచ్చిందని భావించ బడుతున్నది.

## బి. సి. రాయ్‌కి జోహార్లు

కలకత్తా, జూలై 1: వైద్యరత్న డాక్టర్ బి. సి. రాయ్ 82–వ జన్మదినోత్సవం సందర్భంలో ఈ నగర వాస్తవ్యులు నేడాయనకు జోహారు అర్పించారు.

బెంగాల్ రాష్ట్రమంతటాగల అన్నితు లన్నిటిలోని రోగులందరికీ వల్నా, పువ్వులూ వంచిపెట్టబడినాయి.

గవర్నరు పద్మజనాయుడు, ముఖ్యమంత్రి పి. సి. సేన్ తదితర మంత్రులు శ్రీ బి. సి. రాయ్ గృహానికి వెళ్ళి శ్రీ రాయ్ చాయా చిత్రాలవద్ద పుష్పగుచ్ఛాలుంచి, గౌరవం చెల్లించారు.

## ఆఫ్రికానుంచి పోర్చుగల్ ఉద్వాసనకు నాంది

కైరో, జూన్ 30: హోల్డెన్ రాబర్టో నాయకత్వంలో లియోపోల్డ్‌విల్లీలో అంగోలా ప్రవాస ప్రభుత్వం ఏర్పాటు కావటంతోను, సదయుక్త ఆఫ్రికా రిపబ్లిక్ ప్రభుత్వం పోర్చుగల్‌తో దౌత్యసంబంధాలను తెగతెంపులు చేసుకోవటంతోను, పోర్చుగల్‌యొక్క ఆఫ్రికా భూభాగాలలో చలనవాద వ్యతిరేకపోరాటం బాగా నిజ్వంభించింది.

రాబర్టో ప్రవాస ప్రభుత్వాన్ని కాంగో నాయకత్వం ఇదివరకే గుర్తించింది.

## చైనా-రష్యా ఘర్షణ

### తూర్పు యూరప్ నాయకులతో కృశ్చేవ్ చర్చ

బెర్లిన్, జూలై 1: చైనా సోవియట్ యూనియన్ల మధ్య సిద్ధాంత సంబంధమైన వివాదంలో ఏకవైఖరి వహించటానికి రష్యా, పోలండ్, చెకస్లవేకియా, హంగరీ, బల్గేరియా దేశాల నాయకులు నిర్ణయించుకొన్నట్లు తెలిసింది.

క్రియుతులు కృశ్చేవ్, వ్లాడిస్కా గోములుల్కా, రంటోనేవ్ నోవాత్నీ, జానోవ్ కాదర్, తాడోర్ రిఖోవ్, తూర్పు జర్మనీ నాయకుడు వాల్టర్ ఉల్‌బ్రిట్ 70వ జన్మదినోత్సవం సందర్భంలో ఇక్కడికి వచ్చియున్నారు. వీరు 5 గురూ ఇక్కడి ఒక సరస్సులో సరదాగా నౌకా విహారం చేస్తూ ఈ సిద్ధాంతం వివాదం గురించి దాదాపు నాలుగు గంటలసేపు మాట్లాడుకొన్నారు.

శ్రీ ఉల్‌బ్రిట్ ఈ చర్చలలో పాల్గొనకపోయినా శ్రీ కృశ్చేవ్‌తోవేరే సుదీర్ఘ సంప్రతింపులు సాగించారనీ, సోవియట్ వైఖరిని సంపూర్ణంగా సమర్థించారనీ తెలిసింది.

శ్రీ ఉల్‌బ్రిట్‌కు జన్మదినాభినందనలు తెలిపే సభకు చైనా, ఉత్తర వియత్నామ్ దేశాల రాయబారులు హాజరుకాలేదు. వారి తరఫున ఇతరులను పంపారు. దౌత్య ప్రతినిధులకోసం అనుభవంలోనూ ఈ ఇద్దరి తర్వాత స్థానం వహించే రుమేనియారాయబారిడాక్టర్ స్టెఫాన్ క్లెజా మిగతా వారందరి తరఫునా తూర్పు జర్మనీ నాయకునికి అభినందనలు తెలిపారు.

ఈ సంభాషణలు చివరి క్షణంలో ఆగిపోవచ్చుననే ఊహాగానాలకు ఈ ప్రకటన ఉద్వాసన చెప్పింది.

## పుదుచ్చేరిలో ప్రజా ప్రతినిధుల పరిపాలన

### గోబర్డ్ ముఖ్యమంత్రిగా, మరి 5 గురు మంత్రులతో పదవీ స్వీకారం

పుదుచ్చేరి, జూలై 1: శ్రీ ఎడ్వర్డ్ గొబర్ట్ నాయకుడుగా పుదుచ్చేరి మంత్రిమండలి నేటి ఉదయం ఎదవీ స్వీకారం చేసింది. లీఫ్‌కమిషనర్ ఎస్. కె. దత్తా శ్రీ గొబర్ట్ ప్రభృతి 6 గురు మంత్రులచేతా ప్రమాణాలు చేయించారు.

మంత్రిమండలిలోని మిగతావారు శ్రీయుతులు వి. వెంకటసుబ్బారెడ్డి, కె. ఎం. గురుస్వామిపిళ్ళై, మహమ్మద్, ఇస్మాయిల్ మరికర్, ఎం. కె. జీవరత్న ఒడయర్, వి. ఎం.సి. వరదపిళ్ళై.

ఈ పదవీ స్వీకారం సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ గొబర్ట్‌కు ప్రధానమంత్రి నెహ్రూ ఈ దిగువ సందేశం పంపారు. మీకూ మీ సహచరులకూ ఈ సందర్భంలో నా అభినందనలు. పూర్వం ఫ్రెంచివారి ఆధీనావలో వుండిన ఈ ప్రాంతాలతో మిగతా దేశంలో పలెనే ప్రజాప్రతినిధులు పరిపాలనా బాధ్యతను వహించటం ఒక కొత్తఅధ్యాయం కాగలదు. పుదుచ్చేరి భారతదేశంలో విలీనం అయింది లగాయతు చాలా అభివృద్ధి చెందింది. ప్రజాప్రతినిధుల పాలనలో ఆ అభివృద్ధి ఇంకా చకచకా జరగాలనని నమ్ముతున్నాను.

ప్రమాణ స్వీకారానంతరం ముఖ్యమంత్రి గొబర్ట్ 6 గురు మంత్రులు వుండాలన్న తమ కోరికను మన్నించినందుకు ప్రధాన మంత్రికీ, దేశ వ్యవహారాలమంత్రికీ కాంగ్రెస్ అధ్యక్షునికీ ధన్యవాదాలు తెలిపారు. ధైర్యవంతుడైన పరిపాలనలో సహకరించటానికి ఉద్యోగులకూ, ప్రజలకూ విజ్ఞప్తి చేశారు.

ఈ రోజు ప్రభుత్వ కార్యాలయాలకూ, పాఠశాలలకూ సెలవు ఇచ్చారు.

## కేంద్రపాలిత ప్రాంతాల అభ్యుదయం

### శాస్త్రి ఆశాభావం

న్యూఢిల్లీ, జూలై 1: ప్రజలు ఇతోధికంగాను సంపూర్ణంగాను సహకరించగల పక్షంలో కేంద్రపాలిత ప్రాంతాలలో అభివృద్ధి, అభ్యుదయం మరింత శీఘ్రగతిని సాధించ వీలవుతుందని దేశోయాంగమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు పేర్కొన్నారు.

హిమాచల్‌ప్రదేశ్, మణిపూర్, త్రిపుర ముఖ్యమంత్రుల పదవీస్వీకరణ సందర్భంలో వారికి శ్రీ శాస్త్రి ఒక సందేశం పంపుతూ నూతనవ్యవస్థ ఆవరణ సందర్భంలో ప్రజలకు, పాలకులకు హృదయపూర్వక అభినందనలు తెల్పుతున్నానన్నారు. ప్రజాప్రతినిధులు పరిపాలన బాధ్యతలను స్వీకరించడంవల్ల వారి రాజకీయ ఆశయాలు నెరవేరడమేకాక ప్రాంతీయ నైతిక, సహజసంపదను వృద్ధి చెందగలవనికూడా పేర్కొన్నారు.

## పరిషత్తు అధ్యక్షుల పదవీ స్వీకారం నిలుపుదల

### ఉత్తరప్రదేశ్‌లో హైకోర్టు ఉత్తరువు

అల్లాబాద్, జూలై 1: అల్లాబాద్, ఆగ్రా, ఆజంగడ్, మీర్జాపూర్ జిల్లాల జిల్లాపరిషత్తుకు అధ్యక్షులుగా నామినేట్ చెయ్యబడినవారిచే అధికార ప్రమాణ స్వీకారం చేయించ నివ్వవలదని ఆ యా జిల్లా మేజిస్ట్రేటులకు అల్లాబాద్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జగదీశ్‌సాహై నిన్న తాత్కాలికపు ఉత్తరవు జారీ చేశారు.

రాష్ట్రంలోని 45 జిల్లాలకు అధ్యక్షులను రాష్ట్రప్రభుత్వం నామినేట్ చెయ్యడాన్ని అధిక్షేపిస్తూ పెట్టుకోబడిన నాలుగు రిట్ పిటీషన్‌లను న్యాయమూర్తి విచారణ నిమిత్తం స్వీకరిస్తూ పై ఉత్తరువు జారీ చేశారు.

నిన్న హైకోర్టుకు సెలవుకావడంచేత న్యాయమూర్తి, భవనంలోనే రిట్ పిటీషన్‌లను దాఖలుచేశారు:

శ్రీ సత్యనారాయణ్ పాండే (ఎస్.ఎల్.పి; పి. ఎస్. పి; (అల్లాబాద్), శ్రీ భగవాన్‌దాస్ బర్నవాల్ (ఎస్. ఎల్. పి; జనసంఘం; మీర్జాపూర్; బి. పి. దానారియన్ (పతేబాద్) గారలు అర్జీదారులు.

రాష్ట్రంలోని 50 జిల్లాలలోను 45లో జిల్లాపరిషత్తులకు అధ్యక్షులను రాష్ట్రప్రభుత్వం నిన్న నామినేట్‌చేసింది. అచ్చట జూన్ 28న తేదీనే అధ్యక్షపదవికి ఎన్నికలు జరుగవలసివున్నది.

జిల్లాపరిషత్తులను స్థాపించనందు కాబటి అధ్యక్షుల ఎన్నిక చెల్లదనీ అల్లాబాద్ హైకోర్టులో రిట్ పిటీషన్‌లు దాఖలు చెయ్యబడినందున ఎన్నికలను ప్రభుత్వం వాయిదా వేసి నామినేషన్‌లను ఉద్యమించింది.

నామినేటెడ్ అధ్యక్షులు 45 మంది తమ తమ జిల్లాలలో అధికార ప్రమాణస్వీకారంచేసినట్లు కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ చీఫ్ విప్ శ్రీ బనారసీదాస్ తెలియజేశారు.

జిల్లాపరిషత్తుచట్టం 272వ సెక్షన్‌లోని చిక్కులనివారణ ఉత్తరువుపేరిట సుప్రీంకోర్టు తమవారిని పదవిలోపెట్టడంద్వారా అధికార దుర్వినియోగం చేసినట్లు అర్జీదారులు వాదించారు.

## స్వర్ణకారుల పునరావాసం

### స్వర్ణమండలి పథకం పట సంతృప్తి

కలకత్తా, జూన్ 30: బంగారు నిబంధనవల్ల దెబ్బతిన్న స్వర్ణకారులకు పునరావాసం కల్పించే నిమిత్తం సువర్ణమండలివారు ఒక పథకాన్ని దేశంఅంతటా ఒకేవిధంగా అమలు జరపాలని నిశ్చయించుకున్నందుకు అఖిలభారత స్వర్ణకార సంఘంవారు వారిని అభినందించారు.

జూలై 2 ఈ మండలివారు బొంబాయిలో సమావేశమైనప్పుడు ఈ పథకం వివరాలను గూర్చి ఆలోచించి, నిర్ణయాలు చేస్తారు.

ఈ సందర్భంలో ఒక ప్రకటనచేస్తూ, అఖిలభారత స్వర్ణకారసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ అనిల్ బాసు, ఈ వ్యవహారంలో తాముగూడా మండలితో సహకరించి పని చేయగలమని హామీ ఇచ్చారు. ఈ పథకం నిరుద్యోగులైన స్వర్ణకారుల యథార్థ పరిస్థితులకు అనుగుణంగా తయారు చేయవలసిన అవసరాన్నిగూర్చి విజ్ఞప్తి చేశారు.

ప్రతి నిరుద్యోగియైన స్వర్ణకారునికీ తగిన రక్షణతో, రు 7500 లు ఇప్పించాలని ఈ సంఘం పూర్వం సూచించివుంది.



రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ లండన్‌లోని ఇండియా హౌస్‌వద్ద జూన్ 22 న భారతీయ విద్యార్థుల సమావేశంలో ప్రసంగించారు.

# రాజధాని వార్తలు

## ఎన్నికోద్యోగుల వ్యవహారం

### జాదవ్ ప్రకటనపై ముఖ్యమంత్రి మౌనం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 1: 'ప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాలకు సంబంధించిన ప్రశ్నలు ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందగారు చెప్పారు. నన్ను ఆ ప్రశ్నలు అడగకండి' అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి యివ్వాళ సచివాలయంలో పత్రికాప్రతినిధులు జిల్లా ఎన్నికోద్యోగుల గూర్చి ఎన్నికోద్యోగి శ్రీ జాదవ్‌చేసిన ప్రకటనపై అభిప్రాయం అడుగగా అన్నారు.

మరి శ్రీ జాదవ్ మిమ్మల్ని నన్ను కలుసుకున్నారుకాదా అదువల్ల దానిగూర్చి తాము ఏమైనా చెప్పేది ఉన్నదా అన్న ప్రశ్నకు 'దయవుంచి ఆ ప్రశ్న ఏమీ అడగవద్దని చెప్పాను. మీరు అన్యథా భావించకండి. ఆ ప్రశ్న నన్ను అడగకండి.'

### అశాస్త్రీయం

జాదవ్‌చేసిన ప్రకటనగూర్చి అధికారవర్గ ప్రతినిధి ఒకరిలా అన్నారు: 'అఖిలభారత కాంగ్రెసు నియమించిన ఎన్నికోద్యోగి జిల్లా ఎన్నికోద్యోగుల గూర్చి నిన్నచేసిన ప్రకటన శాస్త్రవిరుద్ధం. నిబంధనలకు విరుద్ధం. ఆయన ఆ ప్రకటన చేసేముందు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గాన్ని సంప్రతించాలి ఉన్నది. ఆయన ఆ ప్రకారం చేయలేదు. ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఈ విషయంలో వారికి ఏమీ చెప్పలేదు. మీరు ఏమి చెబుతారు అని ప్రాతపూర్వకంగా అడగవలసి వున్నది. ఆయన అలా అడగలేదు. ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గాన్ని సంప్రతించకుండా ఆయన తొందరపడి అట్టి ప్రకటన చేసివుండవలసిందికాదు.'

### అధికారులనియామకాలు

హైదరాబాదు, జూన్ 29: రవాణా కమిషనరుగా శ్రీ భంత్ చందక్ బదిలీ కావటంతో ప్రభుత్వం వారి స్థానంలో రాష్ట్ర సంక్షేమాధికారిగా సచివాలయంలోని సంక్షేమాధికారిగా శ్రీ ఎం. లోకనాథం ఎన్నిక చేసింది.

చిత్తూరుజిల్లాలో పనిచేస్తున్న శ్రీ టి. ఎస్. రాఘవేంద్రరావు బి. ఏ. ఎస్‌ను ఫస్టు క్లాసు మేజిస్ట్రేటుగా నియమించారు.

కొత్తగా ఏర్పాటైన విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గానికు 29–4–63 నుండి 28–10–1963 వరకు గాని లేక కోర్టు మూసి వేయబడేంతవరకు కాని రెండిటిలో ఏది ముందుగా జరిగితే అంత వరకు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా శ్రీ జి. బదరీ నారాయణమూర్తిని నియమించారు.

పెలవు తదనంతరం శ్రీ జి. వెంకటరెడ్డిని తిరిగి మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసరుగారు నియమించారు.

పెలవునుండి రాగానే శ్రీ టి. త్రయంబకంను తిరిగి తూర్పుగోదావరి జిల్లాపరిషత్ కార్యదర్శిగా నియమించారు.

రాష్ట్ర శాసనసభ నమోయకార్యదర్శిగా శ్రీ వి. కె. విశ్వనాథంను పదవీ విరమణ కానున్న శ్రీ మీర్జా హబీబుల్లాబేగ్ స్థానంలో నియమించారు.

శ్రీ కె. ఆర్. పరమహంస (విశాఖపట్నం జిల్లా)ను మూడవ తరగతి మేజిస్ట్రేటుగా నియమించారు.

పెలవు తదనంతరం శ్రీ వి. వెంకట నరసయ్యను తిరిగి ఖమ్మం జిల్లాపరిషత్ కార్యదర్శిగా నియమించారు.

డెప్యూటీ కలెక్టరు, శ్రీ పి. ధనంజయరావును తిరుమల – తిరుపతి దేవస్థానం, తిరుపతికు, ప్రత్యేక డెప్యూటీ కలెక్టరు (భూమిని స్వాధీనపరచుకొనుట)గా శ్రీ జి. వి. పలపతిరావు స్థానంలో నియమించారు శ్రీ పలపతిరావుకు బదిలీ అయ్యింది.

సిద్దిపేట రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు, శ్రీ వి. వేణుగోపాలరావుకు 4-7-63 నుండి 60 రోజులపాటు పెలవు యివ్వబడింది.

## జంటనగరాల్లో భిక్షాటన నేరం

### అక్టోబర్ 1 నుంచి కొత్తచట్టం అమలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 1: అక్టోబర్ 1 నుంచి, జంటనగరాలలో భిక్షాటన నేరమవుతుంది. అరోజునుంచీ కొత్తచట్టం అమలుకి వస్తుంది. ఈ చట్టాన్ని ఇవాళ గెజెట్‌లో ప్రకటించారు.

చట్టాన్ని ధిక్కరించి భిక్షాటనచేస్తూ పట్టుకోబడితే ఆరునెలలు కఠిన శిక్ష అనుభవించవలసి వస్తుంది.

మునిసిపల్ కార్పొరేషన్ 200 మంది అశక్తులైన భిక్షుకులకు ఆశ్రయం కల్పించేందుకు వసతిగృహం ఒక శరణాలయాన్ని ఏర్పాటు చేయదలచింది.

ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ నిర్వహిస్తున్నవి. ఇటువంటి రెండు శరణాలయాలున్నాయి, కార్పొరేషన్ వర్గాల లెక్కప్రకారం జంటనగరాలలో 10 వేల మంది బిచ్చగాళ్లున్నట్లు అంచనా.

## రాజధానిలో అరవింద సంఘం విభాగం

### శ్రీ నగేష్ ప్రారంభోత్సవం

హైదరాబాదు, జూలై 1: శ్రీ అరవింద సంఘం తాలూకు శాఖకు నిన్న ఇచట జూబ్లీహిల్స్‌లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్, జనరల్ ఎస్. ఎం. శ్రీ నగేశ్ ప్రారంభోత్సవం జరిపారు.

ఈ శాఖను ఏర్పాటుచేయుటంలో జంటనగరాల సాంస్కృతిక జీవనం విశేషంగామెరుగులు దిద్దుకోగలదని వారన్నారు.

శ్రీ అరవింద పేరు ప్రఖ్యాతులుకల దేశనాయకుడు. ప్రారంభదశలోనే స్వాతంత్ర్యసమరాన్ని నడిపినవ్యక్తి. లోతైన ఆధ్యాత్మికచింతన కలవాడు, యోగి. ఆలోచన, ఆచరణకు ఫలన్వయంకుదర్చకలవ్యక్తి. శ్రీ అరవిందఆశ్రమం గొప్ప ఆధ్యాత్మిక ప్రయోగశాల అంటూ గవర్నర్ వారికి జోహార్లర్పించారు.

విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షతవహించారు.

డా. జి. ఎస్: మెల్కోటే, మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు, జస్టిస్ హెచ్.పి. అయ్యర్ పంపిన శుభవందేశాలను డా. పి. ఎస్. రామచంద్రన్ చదివారు.

ఈ సందర్భంలో మాత్ర ప్రత్యేకంగా పంపిన సందేశాలు, ఆశీస్సులను శ్రీమతి చంద్రా డి. రెడ్డి చదివి వినిపించారు. తర్వాత శ్రీ అరవిందాశ్రమంపై ఒక చలనచిత్రం ప్రదర్శింపబడింది.

## శ్రీ సంజీవరెడ్డికి స్వర్ణోత్సవం

హైదరాబాద్, జూలై 1: శ్రీ సంజీవరెడ్డిగారి స్వర్ణోత్సవము జూలై 8 వ తేదిన జరుగుతుందని స్వర్ణోత్సవ సంఘ కార్యదర్శి శ్రీ యర్రం సత్యనారాయణ ప్రకటించారు. ఆ రోజున శ్రీ సంజీవరెడ్డికి అభినందన పత్రము, సంస్మరణ సంచిక, రొక్కం బహూకరిస్తారు.

## గిరిజన అభివృద్ధి బ్లాకులుగా మార్పు

హైదరాబాద్, జూలై 1: 1963-64 సంవత్సరంలో తూర్పు గోదావరిజిల్లా అడ్డతీగల ఖమ్మంజిల్లా భద్రాచలం బ్లాకులను గిరిజన అభివృద్ధి బ్లాకులుగా మార్చుటకు ప్రభుత్వము అంగీకరించింది. ఈ మార్పు 1963 ఏప్రిల్ 1 నుండి అమల్లోకివచ్చింది.

## ప్రమాదంపాలై కూలీ ఆకస్మిక మృతి

హైదరాబాదు, జూన్ 30: నిన్న సికింద్రాబాదులోని తాతా నిల్వాగారవద్ద భారీ ఇనుపచట్రాలను పైకెత్తుతూ మల్లయ్య అనే కూలీ ఆకస్మిక మరణానికి లోనయ్యాడు.


దేనా బ్యాంక్

ఇచ్చుచున్నది

| | వడ్డీ |
|---|---|
| సేవింగ్స్ అక్కౌంటు | 3% |
| మైనర్ల సేవింగ్స్ స్కీము | 3% |
| ఫిక్సెడ్ డిపాజిట్లు | 4% TO 5% |
| 5-ఏళ్ల కేష్ సర్టిఫికేట్లు | 4 3/4% |

దేవకరన్ నానజీ బ్యాంకింగ్ కంపెనీ లి.

రిజిస్టర్డ్ ఆఫీస్ దేవకరన్ నానజీ బిల్డింగ్స్, హార్నిమన్ సర్కిల్, ఫోర్టు, బొంబాయి-1

ప్రెసిడెంట్ పి. గాంధీ మేనేజింగ్ డైరెక్టర్ DBR/VEL/42

# ఏకగ్రీవంగా సభ్యుల ఎన్నుకునే పంచాయతీకి 10 వేలు బహుమతి

## ప్రభుత్వ ఆలోచన: రావులపాలెం చప్టావంతెనను ప్రారంభిస్తూ మంత్రి శ్రీ చెన్నారెడ్డి వెలడి

కాకినాడ, జూలై 1: పోటీ చేయడానికి వూపుకోకుండా, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకునే పంచాయతీకి రు 10 వేలు బహుమతి యివ్వాలనే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నదని ప్రణాళికలమంత్రి డా॥ ఎం చెన్నారెడ్డి చెప్పారు.

గురువారం 26 వ తేదీన కొత్తపేట. పంచాయతీ సమితికి చెందిన రావులపాలెం వద్ద రు 25 వేల ఖర్చులో నిర్మించిన చప్టా వంతెనకు ప్రారంభోత్సవం చేస్తూ మంత్రి డా॥ చెన్నారెడ్డి పై విషయాన్నివెల్లడించారు. ఆయన ఇంకా యిలా అన్నారు ప్రజలలో తమ కాళ్ళపై తాము నిల్చుకోవాలన్న, స్వయం సహాయ భావాలను కల్పించేందుకు ప్రతి పంచాయతీ తన దృష్టిని కేంద్రీకరించాలి.

1962-63 లో 5000 పంచాయతీలు మాటికి నూరుసార్లున్నలు వసూలు చేశాయి. ప్రజల విరాళం రు 10 వేలతో చప్టావంతెనను నిర్మించిన రావులపాలెం పంచాయతీ కృషి ప్రశంస నీయమైనది. అధికారోత్పత్తికి గ్రామస్థుల కృషి అభినందనీయము

ప్రధాన సచేలక్ శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు మంత్రిగార్కి స్వాగతము చెప్పుతూ. రావులపాలెం గ్రామస్థుల కోర్కెలను శీఘ్రముగా ప్రభుత్వము సంపూర్ణమైన సహాయమివ్వాలని కోరారు. జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ తోట రామస్వామి (ఎం. ఎల్. సి.) సభకు అధ్యక్షతవహించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విషయంలో జిల్లాపరిషత్ సంపూర్ణ సహకారముంటుందని శ్రీ రామస్వామి హామీనిచ్చారు.

పంచాయతీ అధ్యక్షుడు శ్రీ నభినేటి శేఖరరాజు మంత్రిగార్కి విజ్ఞాపనపత్రాన్ని సమర్పిస్తూ. కోమరాజులంక చానల్ పంపింగ్ స్కీమును, గ్రామానికితారురోడ్డు, హైస్కూలుకు భవనాలను మంజూరు చేయించవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

రాష్ట్ర పంచాయతీరాజ్ మండలి అధ్యక్షుడు శ్రీ జె. వెంకటరావు మాట్లాడుతూ, పంచాయతీ అధ్యక్షులు, వుద్యోగులు సేవాభావంతో పనిచేయాలని విజ్ఞప్తిచేశారు.

అంతకుముందు మంత్రి ప్రభృతులు రాజవరం, వెలిచేరు, పులిదిండి, వసంతవాడ, తాడిపూడి, ఆత్రేయపురం, కట్టుంగ, అంకంపాలెంగ్రామాలలో పంచాయతీ భవనాలకు మంత్రిగారు శంకుస్థాపన చేశారు.

## భారతీయులపై పాక్ దుండగుల అకృత్యాలు

### నాడియా సరిహద్దులో కానిస్టేబుల్ సాహసం

కలకత్తా, జూన్ 30: తన్ను ఎత్తుకు పోవడానికి ప్రయత్నించిన పాకిస్తాని దుర్మార్గుల అగడాన్ని అరికట్టడంకోసం నాడియా జిల్లాలో ఫుల్‌బారీ పోలీసుఠాణాకు చెందిన ఒక కాన్‌స్టేబుల్ ఇరుకొండు తుపాకి కాల్పులు సాగించాడు.

ఆ పోలీసునేగాక, ఇంకా కొంతమంది భారత పౌరు లుగూడా బలవంతంగా సరిహద్దుల అవతలికి లాక్కు పోవడానికి వాళ్ళు ప్రయత్నించారట.

ఈ సంఘటన నిన్న జరిగింది. దాదాపు 150 మంది పాకిస్తాని దుండగులు కర్రలతో, కటు లతో సరిహద్దులను దాటివచ్చి, అక్కడ పాకిస్తాని పశువుల మేపడానికి ప్రయత్నించారు. అక్కడ అన్నీ పంటపొలాలు. అందువల్ల ఆ పశువుల తోలడానికి అక్కడి భారతీయులు ప్రయత్నించగా, వారిని కొట్టడానికి పాకిస్తానీలు ప్రయత్నించారు

ఈ గలాటను విని, సరిహద్దులలో రక్షణకు వున్న పోలీసులు గ్రామస్థులకు జాగటగా నిల్వడానికి వచ్చారు. అప్పుడు ఆ దుండగులు ఒక భారత్ కాన్‌స్టేబులును చుట్టుముట్టి, అతని రైఫిల్‌ను లాక్కోడానికి ప్రయత్నించారు.

ఈ సందర్భంలో ఆ కాన్‌స్టేబులుకు, కొంతమంది భారతీయులకు స్వల్పమైన దెబ్బలు తగిలాయి.

ఆతర్వాత పాకిస్తాని దుండగీళ్లు పారిపోయారు.



జూన్ 28 న హైదరాబాద్‌లో జిల్లా గణాంకశాఖాధికారుల సమావేశానికి ప్రణాళికల మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

# రాజ్యాంగం 17 వ సవరణ బిల్లును వ్యతిరేకించాలి

## రైతాంగానికి స్వతంత్రపార్టీ అధ్యక్షుడు రంగా విజ్ఞప్తి

### ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శ

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, జూలై 1: పార్లమెంటు ముందున్న 17 వ రాజ్యాంగ సవరణ బిల్లు చట్టమయిందంటే సామాన్య రైతులు అన్నివిధాల అనర్హులుగా పరిగణింపబడుతారు నామమాత్రపు పరిహారం చెల్లింపుతో వారి భూములను సహకార వ్యవసాయ క్షేత్రాలవారు తీసుకునే ప్రమాదముంటుంది. న్యాయస్థానాలకు అప్పీలు చేసుకునే హక్కు రైతులకు వుండదు. గనుక ఈ బిల్లును రైతులు, వ్యవసాయ కూలీలు వ్యతిరేకించాలి. అని అఖిల భారత స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా విజ్ఞప్తిచేశారు.

నెల్లూరు జిల్లా స్వతంత్రపార్టీ విస్తృత సమావేశం ఇక్కడ ఏర్పాటుచేసిన బహిరంగసభలో మాట్లాడుతూ, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల పన్నులు విధించటాన్ని, ఆదాయాన్ని పెంచుకొనుటకు తీసుకున్న యితర చర్యలను శ్రీ రంగా ఖండించారు. ఆయన ఇంకా యిలా అన్నారు:

"17 వ రాజ్యాంగ సవరణబిల్లు చట్టమయితే, ప్రతి చిన్నరైతు భూ కమతాన్ని ఎస్టేట్‌లో కలుపుకునేందుకు హక్కు ఏర్పడుతుంది. ఆతరువాత జమీందార్లు ఎస్టేట్లు తీసుకున్నమాదిరిగానే ఈచిన్నరైతుల భూకమతాలు తీసుకోబడుతవి. గనుక రైతులు ఈ బిల్లుకు తమ నిరసనను తెలియజేస్తూ లోక్‌సభ కార్యదర్శికి పోస్టుకార్డు వ్రాయాలి. అందులో తమ పట్టా నంబర్లు, అడ్రసులు వ్రాయాలి.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల ప్రజలపై విధించిన పన్నుల భారము వ్యయమైనదిగాదు. ఇష్టము వచ్చినట్లు విధించిన, అపరిమితమైన ఈ పన్నుల భారాన్ని ఆర్థికపరిస్థితిగూడా సమర్థించజాలదు. ఈ పన్నుల విధింపు సాంఘికంగా హానికరమైన చర్య. 1962-64 మధ్య భూమిశిస్తు భారాన్ని 200 శాతానికిపైగా పెంచటము మరో రు. 7 కోట్ల పన్నులు చేశారలచడము, అదనపు ఆదాయాన్నంతా రాష్ట్ర స్థాయిలో ఇప్పటికే విపరీతంగా పెరిగిపోయిన పరిపాలనా యంత్రాంగానికి ఖర్చుపెట్టి చూడటాలే ఆత్మవంచన పరిస్థితి దుర్వినియోగ పరచడమవుతుంది. రైతులపై "నిర్బంధ పొదుపు"ను రుద్దడము రైతులను మోసపుచ్చడమే. 1963-64 లో రైతులకు రు. 676 కోట్లు ఋణంగా యివ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము విధిగా భావిస్తున్నది. అయితే ప్రభుత్వమిచ్చే ఋణాలలో రైతులపాలే మొత్తము 75 శాతంకంటే ఎక్కువ వుండదు. తమ ప్రభుత్వానికి ఇవ్వని ఋణాలలో 50 శాతం మొత్తంకంటే ఎక్కువ రైతులు పొందలేరు. వీటిలోన మధ్యస్థులైన అధికార్లు మొదలయిన వారికు ప్రయోజనము. ప్రజలు ఒక్కటిగా నిలిచివచ్చే జనరల్ ఎన్నికలలో కాంగ్రెసును ఓడించాలని విజ్ఞప్తిచేస్తున్నాను

పంచాయతీరాజ్, సహకార, దేవాదాయ శాఖలు వ్యక్తిగత, వర్గ, పార్టీ ప్రయోజనాలకు, ఎలా వుపయోగించుకుంటున్నదీ, ప్రజా సంక్షేమానికి విస్తరించి వస్తున్న ఆంధ్ర ప్రభుత్వంలోని కాంగ్రెసు మంత్రి, మాజీ కాంగ్రెసు మంత్రి వాడించుకున్నారు."

సభకు శ్రీ పి. కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి, శ్రీ పి. రామచంద్రారెడ్డి, శ్రీరామమూర్తి గారు, ప్రభుత్వవిధానాలను, బంగారు, చెక్కెర కంట్రోళ్లను విమర్శిస్తూ ప్రసంగించారు.

## ఐ. ఏ.ఎస్.. ఐ.పి. ఎస్‌లు

న్యూఢిల్లీ, జూన్ 30: దేశంలో ఐ.ఎ.ఎస్, ఐ. పి. ఎస్ వారు ఎంతమంది ఉన్నారో ప్రస్తుతం సమీక్షచేయబడుతున్నదని నేడిచట అధికారరీత్యా వెల్లడయింది.

ఐ. ఏ. ఎస్, ఐ పి ఎస్ వారు ఎంతమంది ఉన్నారో, అధికారులుగా ఎంతమంది ఉన్నారో ఈ తేడాలను పూరించటానికి ఎట్టి చర్యలు తీసుకున్నదీ నేటిరాకుకల సమాచారాన్ని అందజేయవలసిందిగా కేంద్ర దేశీయాంగశాఖ రాష్ట్రప్రభుత్వాలను కోరింది.

సాధారణంగా ఈ తేడా ప్రత్యక్ష నియామకాల సంఖ్యలో కనబడుతున్నదని ప్రమోషన్లు జరుగుతున్న వారి సంఖ్యలో కనబడటం లేదని 1960లో జరిగిన పరిశీలన తెల్పింది.

మూడేళ్ళకొకసారి ఈ పరిశీలన జరుగుతున్నది,

ప్రస్తుతం అధికార రీత్యా ఐ. ఏ. ఎస్: వారు 2251 మంది, ఐ. పి. ఎస్. వారు 1258 మంది ఉన్నారు. 1950లో ఆ సంఖ్యలు 1206, 590.

తతీయ పంచవర్ష ప్రణాళికలోని ఆరవ రాలను అంచనా వేసిన తర్వాత ఐ.ఏ.ఎస్ వారి నియామకాలకు అంచె వారి కార్యక్రమాలు రూపొందించారు. ఇప్పుడు సమిష్టి పోటీ పరీక్ష ప్రతిపదికపై ఏటా 90నుండి 100 మందివరకు ఐ.ఏ.ఎస్. వారిని చేర్చుకుంటున్నారు.

ఐ. పి. ఎస్ విషయంలో ఏటా సుమారు 75 మందిని చేర్చుకుంటున్నారు.

## మదరాసు వార్తలు

### హామిల్టన్ బ్రిడ్జి పునర్నిర్మాణము

మద్రాస్, జులై 2: మద్రాస్ ప్రభుత్వము కార్పరేషన్‌కు హామిల్టన్ బ్రిడ్జి పునర్నిర్మాణమునకు రు. 2 లక్షలు తూర్పు, పశ్చిమరాజా అన్నామలైపురములను కలిపే బకింగ్‌హాం కాల్వమీద వచ్చిన నిర్మాణమునకు 1 లక్షా 30 వేలు మంజూరు చేశారు.

### సెకండరీ పాఠశాలల్లో పనిరోజులు

మద్రాస్, జులై 1: సెకండరీ పాఠశాలల్లో పనిరోజులను 200 నుంచి 220 కి హెచ్చించే ప్రతిపాదనకు, దక్షిణ భారత ఉపాధ్యాయ సంఘ కార్యవర్గము వ్యతిరేకతను వెల్లడించింది. సమావేశానికి శ్రీ ఎ. కె. సీతారామన్ అధ్యక్షత వహించారు.

### ప్రభుత్వరంగంలో ఎరువుల కర్మాగారం

మద్రాస్, జులై 1: ప్రభుత్వరంగంలో మద్రాస్ దగ్గరగా సంవత్సరానికి లక్షటన్నుల సత్రజనిత ఎరువులను తయారుచేసే కర్మాగారాన్ని స్థాపించాలని ఫర్టిలైజరు కార్పరేషన్ ఆలోచిస్తున్నది. దీనికి రు 35 కోట్లు ఖర్చు అంచనావేశారు. ఈ కర్మాగారం పూనమల్లిలో గాని త్రివెల్లూరులోగాని నిర్మిస్తుంది.

### మహారాష్ట్ర శ్రీ పాండురంగ భజనమండలి

మద్రాస్, జులై 2: మహారాష్ట్ర శ్రీ పాండురంగ భజన్‌మండలి యాజమాన్యమున ఆషాఢ శుద్ధ ఏకాదశి 56 వ వార్షికోత్సవము ఈనెల 1 వ తేదీనుండి 1/6 కృష్ణస్వామేస్త్రీ విధిలోని శ్రీ లవంగధారతి భావాజీమఠంలో ప్రారంభమై నాయి. 3వతేదీన ఉదయం 7 వ తేదీ ఉదయం ఉంగేగంవు గోపాలకుల. అన్నప్రదానం 8 వ తేదీ విడుగూలి జరుగుతుంది.

### కన్యకాపరమేశ్వరి దేవస్థానం గీతాజ్ఞాన యజ్ఞం

మద్రాస్, జులై 2: మే 20 వ తేదీ నుంచి శ్రీ కాళహస్తి శ్రీ శుక బ్రహ్మాశ్రమ స్థాపకులు శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వామి శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ప్రతి ఉదయం గీతాపారాయణము, సాయంత్రము గీతా ప్రవచనము చేస్తున్నారు. ఈనెల 7 వరకు జరిగే ఈ ప్రబోధమును సద్వినియోగము చేసుకోవలసిందిగా భక్తులకు శ్రీదేవి వెంకటసుబ్బయ్య విజ్ఞప్తి చేస్తున్నారు.

# జాతి సముద్ధరణలో శరీరపోషణ ముఖ్యం

## కోయంబత్తూర్‌లో శిక్షణ ముగించిన ఆంధ్ర మహిళా ఉద్యోగులకు సుబ్రహ్మణ్యం హితవు

కోయంబత్తూర్, జూన్ 30: దేశంలో దారిద్ర్య, అజ్ఞానాలను నిర్మూలించి సర్వసమాజ నిర్మాణాన్ని సాధించాలంటే, మానవులకు తగు శిక్షణ యివ్వటం ఒక్కటే మార్గమని కేంద్ర ఉక్కు భారీపరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, ఆంధ్రప్రదేశ్ సహాయ మహిళా సంక్షేమాధికారుల గోష్ఠిలో ప్రసంగిస్తూ విశదంచేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోని 20 జిల్లాలనుంచి వచ్చిన 22 మంది మహిళాసంక్షేమాధికారులు పోషణ శాస్త్రంలో (అప్లయిడ్ న్యూట్రిషన్) 30 రోజుల ప్రత్యేక శిక్షణ ముగించిన సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం పైవిధంగా చెప్పారు.

జాతీయ అభివృద్ధికి సంబంధించిన వివిధ రంగాల్లోను మనము ఆశిస్తున్నంత శీఘ్రంగా పురోభివృద్ధి జరగకపోవటానికి ప్రధాన కారణమేమంటే ఆరోగ్యలోపమేనని, కాబట్టి జాతీయ నిర్మాణానికి ఆర్థం, శరీర పుష్టి సమం చెప్పవలసి ఉంటుందని కేంద్ర మంత్రి అన్నారు. అది సాధ్యంకాగలదన్నారు.

ఈ శిక్షణలో పాల్గొన్న 22 మందికి శ్రీ సుబ్రహ్మణ్యం యోగ్యతా పత్రాలు బహూకరించారు.

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమశాఖ ఉద్యోగులు యీ శిక్షణనుగాను కోయంబత్తూర్ వచ్చినందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు.

ఈ సమావేశానికి శ్రీ టి. యస్. అవినాశలింగం అధ్యక్షత వహించారు.


4864

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: స్టీల్ క్రేట్ హౌస్, 4 వ ఫ్లోర్, దిన్‌షావాచా రోడ్, బొంబాయి-1.

మద్రాసు-నాగపట్నం/స్ట్రెయిట్స్

కె.కె.కె. 'స్టేట్ ఆఫ్ మద్రాస్'

తేది 22-7-63 మద్రాసు మండియు

తేది 23-7-63 నాగపట్నం మండియు

బయలుదేరును. ఇతర వివరములకు వ్రాయండి-

ఏజెంట్లు:

కే.పి.వి. షేక్ మహమ్మద్ కాదర్ & కో

41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.

ఫోన్: 22761 తంతి: "SHIPINDIA"

పండగశాల, నాగపట్నం.

ఫోన్‌నెం: 72. తంతి: "SHIPINDIA"



THE INSTITUTE OF ENGG.,

(ESTD: 1959)

TIRUPATI

1. A. M. I. E. (India) బి. ఇ. డిగ్రీకి సమానము.

విద్యార్హత: S.S.L.C., VIIth form, P.U.C., B.Sc., L.M.E.'s etc.,

ప్రాస్పెక్టసు రు. 1/-

2. OVERSEER COURSE: S.S.L.C.లు అర్హులు.

ప్రాస్పెక్టస్ 0-25 న. పై.

అడ్మిషన్లు జరుగుచున్నవి : : కొద్ది సీట్లు మాత్రమే వున్నవి

Admn. Office: 97, Theerthakatta St., TIRUPATI.



దేవసుందరి

ఇందు మూలమున తెలియపరచున దేమనగా మా 'దేవసుందరి' (తెలుగు) చిత్రమునకు అన్ని ఏరియాలకు ఎక్స్‌ప్లాయిటేషన్, ఎగ్జిబిషన్, డిస్ట్రిబ్యూషన్ పూర్తి హక్కులను అపరాజిత ఫిల్మ్స్, విజయవాడ,వారికి లీజు ఇచ్చివున్నాము. ఈచిత్రానికి అపరాజిత ఫిల్మ్స్ ప్రస్తుత యజమానులైవున్నారు.

(సం) ఎమ్. హెచ్. ఎమ్. మూనాన్,
ప్రొపయిటరు,
మూనాన్ మూవీటోన్, మద్రాసు-28.

జూలై విడుదల — అపరాజిత ఫిల్మ్స్.



తలనొప్పి వలన ప్రోగ్రాము పాడయేది...

సారిడన్ 'రోష్'

నొప్పిని పోగొట్టును, నీరసమును, నవోత్సాహము కలిగించును

సారిడన్ వొళ్ళంతా త్వరితముగా, విరవాయముగా, నిశ్చయముగా స్వస్థత కలిగించును. తలనొప్పి, ఒంటినొప్పి, వంటినొప్పి, జ్వర చిహ్నములు, మామూలు అస్వస్థతలకు సారిడన్ వేసుకోండి. పెద్దవారికి 1 బిళ్ళ; పిల్లలకు ½ నుండి ¼ బిళ్ళ వరకు.

ఒకే సారిడన్ బిళ్ళ చాలును

ఒక బిళ్ళ ఖరీదు 13 నయా పైసలు

'రోష్' తయారు

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

WT-VT-4799


## శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ:

# ఎం.ఇడి; బి.ఇడి; ఎం.ఎ., సంగీత నాట్య విశారద ఫలితాలు

తిరుపతి, జూన్ 30: గత మార్చి—ఏప్రిల్ మాసాలలో జరిపిన క్రింది పరీక్షలలో క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:

### ఎం. ఇడి. డిగ్రీ

పార్టు I

తతీయశ్రేణి 1 మాత్రం

### బి. ఇడి. డిగ్రీ

పార్టు 1

ప్రథమశ్రేణి: 93 మరియు 211.

ద్వితీయశ్రేణి: 2 9 10 12 నుండి 14 21 27 28 31 34 35 37 38 47 48 55 59 66 69 నుండి 73 76 78 81 86 89 96 99 104 05 08 10 13 14 19 22 28 45 66 75 నుండి 78 81 82 87 97 202 05 09 10 12 17 19 28 నుండి 31 33 36 37 39 46 48 50 56 61 66 70 మరియు 74 నుండి 76.

తృతీయశ్రేణి: 1 3 నుండి 8 11 16 18 నుండి 20 22 24 నుండి 26 29 30 32 33 39 41 42 44 నుండి 46 50 నుండి 54 57 58 63 64 67 68 74 77 79 82 నుండి 85 87 88 90 నుండి 92 94 97 98 100 02 03 6 07 09 11 12 15 నుండి 18 20 21 23 నుండి 27 29 నుండి 38 40 నుండి 44 46 నుండి 53 55 నుండి 58 60 నుండి 63 65 68 72 74 79 80 83 84 88 89 91 నుండి 93 95 96 98 నుండి 201 04 06 నుండి 08 13 14 16 18 21 నుండి 27 32 34 40 నుండి 45 47 49 51 52 54 55 57 నుండి 60 62 64 65 67 నుండి 69 71 నుండి 73 77 78 81 మరియు 82.

పార్టు 2

ప్రథమశ్రేణి: లేరు.

ద్వితీయశ్రేణి: 2 4 10 12 నుండి 14 20 21 24 నుండి 26 28 30 31 34 నుండి 37 39 44 45 47 నుండి 49 51 55 57 63 64 66 68 నుండి 70 72 76 77 81 87 93 96 97 99 104 08 నుండి 10 13 14 19 25 27 31 35 42 43 48 నుండి 50 52 53 55 నుండి 57 59 62 నుండి 66 75 నుండి 78 80 నుండి 82 87 నుండి 89 91 నుండి 93 96 నుండి 200 05 06 08 నుండి 14 17 నుండి 19 21 24 26 28 నుండి 34 36 39 43 నుండి 48 50 నుండి 52 54 55 58 నుండి 62 65 67 నుండి 72 74 76 మరియు 77.

తృతీయశ్రేణి: 1 3 5 నుండి 9 11 16 నుండి 19 22 27 29 32 33 38 41 నుండి 43 46 50 52 నుండి 54 58 59 62 65 67 71 73 74 78 79 82 నుండి 86 88 నుండి 92 94 98 100 నుండి 03 05 నుండి 07 11 12 15 నుండి 18 20 నుండి 24 26 28 నుండి 31 33 34 36 నుండి 41 44 నుండి 47 51 54 58 60 61 74 79 83 84 86 95 201 నుండి 04 07 16 22 23 25 27 35 37 40 నుండి 42 49 56 57 63 64 66 73 75 మరియు 78.

15 23 40 56 60 61 75 80 95 185 90 94 215 20 38 మరియు 53 నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడును.

### ఎం. ఎ.

బ్రాంచి V (ఎ) ఇంగ్లీషు

పార్టు 2 ఫైనల్

ప్రథమశ్రేణి: లేరు.

ద్వితీయశ్రేణి: 173 నుండి 76 78 79 మరియు 81 నుండి 85.

బ్రాంచి V (జి) : రుదు.

పార్టు 1 ప్రీవియస్

110 మాత్రం.

### బి. మ్యూజిక్ డిగ్రీ

పార్టు 1

తృతీయశ్రేణి: 3 నుండి 6.

పార్టు 1 (ఎ)—ఇంగ్లీషు మినహాయింపు: 2 మాత్రం.

పార్టు—1 (బి) మరో భాష మినహాయింపు: 1 మరియు 2.

పార్టు 1 (సి) జనరల్ ఎడ్యుకేషన్ మినహాయింపు: 1 మాత్రం.

పార్టు 2

ప్రథమశ్రేణి: 3 మాత్రం.

ద్వితీయశ్రేణి: 1 మరియు 4.

తృతీయశ్రేణి: 2 మాత్రం.

### సంగీతనాట్య విశారద

బిరుద పరీక్షలు

మ్యూజిక్

పార్టు 1

ప్రథమశ్రేణి: 9 మరియు 18.

ద్వితీయశ్రేణి: 3 7 13 15 16 మరియు 20 నుండి 22.

తృతీయశ్రేణి: 1 2 5 8 12 14 మరియు 17.

పార్టు 1 (ఎ) రెండవ భాష మినహాయింపు: 6 10 మరియు 11.

పార్టు 1 (బి) జనరల్ ఎడ్యుకేషన్ మినహాయింపు: 4 మాత్రం.

### సంగీత విశారద

పార్టు 11

ప్రథమశ్రేణి: 3 మాత్రం.

ద్వితీయశ్రేణి: 1 మరియు 5.

తృతీయశ్రేణి: 2 4 మరియు 8.

### నాట్య విశారద

పార్టు 11

ప్రథమశ్రేణి: లేరు.

ద్వితీయశ్రేణి: లేరు.

తృతీయశ్రేణి: 21 మరియు 22.


రేపు వారం

ఆబాలగోపాలానికి అభిమాన పాత్రులైన

అష్టమిత్రులు

శ్రీరాజరాజేశ్వరి ఫిలిం కంపెనీ వారి చిత్రం

దర్శకుడు కె.బి.నాగభూషణం

'అష్టమిత్రులు' పెండితెర నవలకు: "పద్మ ప్రభాస" మద్రాసు-17. వెల 82 న.పై. — వి.పి.పి. అదనం.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad
Phone: Madras 22244 & 21747 Hyderabad42703.